వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం19, అక్టోబర్, 2022 16 పేజీలు


## ఉపాధిహామీ పథకాన్ని రద్దుచేయాలని కేంద్రం కుట్ర..!



2లో..

# పోడు భూముల పేరుతో వసూళ్ల దందా

ములుగు, ప్రభాతవార్త : పోడు భూములకు పట్టాలిప్పిస్తామంటూ కొంతమంది అమాయక రైతుల నుండి అక్రమార్కులు వసూళ్లకు పాల్పడుతున్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా బ్రోకర్లు ఎకరాకు ఇంతా అని రేటు ఫిక్స్ చేసి గుట్టు చప్పుడు కాకుండా వసూళ్లకు తెరలేపినట్లు సమాచారం. అమాయక గిరిజన, గిరిజనేతరులైన రైతుల నుండి ఇప్పటికే కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద పోడు రైతుల భూములకు పట్టాలిచ్చేందుకు సర్వే నిర్వహిస్తుండగా కొంత మంది అక్రమార్కులు మీ భూములకు పట్టాలిప్పిస్తామని చెప్పి వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు.

2 లో..



పట్టాలిప్పిస్తామని భారీగా వసూళ్లు ?

పేద ప్రజల జేబులు గుల్లచేస్తున్న బ్రోకర్లు

# ప్రాణం తీసిన పిడుగు



అకాల వర్షాలతో పోతున్న ప్రాణాలు

ఇద్దరురైతులు, ఒక కూలీ మృతి

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్: అకాలవర్షాలు ఆపై ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగులకు రైతుల ప్రాణాలు పోతున్నాయి. మంగళవారం జిల్లాలోని అనేక చోట్ల పడిన పిడుగులకు ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ అకాలవర్షాలు పంటను నష్ట పర్చడమే గాక పంటపై ఆధారపడిన రైతుల ప్రాణాలు కూడా తీస్తున్నాయి.



16లో..



# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వరంగల్‌కు ఉత్తమ ర్యాంక్

- ఓ.డీ.ఎఫ్ లో హ్యాట్రిక్ సాధించిన వరంగల్ నగరం
- యునెస్కో జి.ఎస్ ఎల్.సి సభ్యురాలిగా నియామకం పట్ల మేయర్ హర్షం
- మేయర్ అధ్యక్షతన బల్దియా కౌన్సిల్ సమావేశం



వివరాలు 2 లో..

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్ : గ్రేటర్ వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో ముందుంచిన 3 ఎజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

# ఘనంగా రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాలు ప్రారంభం



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

క్రీడాకారులు కృషి, పట్టుదలతో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలి

రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చోంగ్తు



16 లో..

# పోడు భూముల పేరుతో వసూళ్ల దందా

(మొదటి పేజీ తరువాయి..)

దర్గాగా దొంగలు గ్రామాల్లో తిష్టవేసి ఈ దందాకు పాల్పడుతున్నారని తెలిసింది. తాతలు, తండ్రులు ఎంతో కష్టపడి పోడు చేసిన భూములు సుమారు 50 ఏళ్ల నుండి సాగు చేసుకుంటుండగా ప్రభుత్వం వారికి భూ హక్కు పత్రాలు ఇచ్చేందుకు పారదర్శకంగా సర్వే నిర్వహిస్తుండగా కొంత మంది వసూళ్లకు పాల్పడుతూ పోడు రైతుల జేబులు గుల్ల చేస్తున్నారు. భూములను దక్కించుకోవాలని ఉద్దేశ్యంతో రైతులు అప్పో సప్పో చేసి వసూల్ రాజాలకు ముట్టజెప్పుతున్నట్లు తెలుస్తుంది. అమాయక పోడు రైతులను మభ్య పెడుతున్న కొందరు ఎకరాకు రూ. 16 వేలు ఇస్తూ పట్టాలిప్పిస్తామని ఇప్పటికే సుమారు 500 మంది అమాయకుల వద్ద వసూలు చేసినట్లు సమాచారం. ములుగు జిల్లాలో అధికంగా గిరిజనులు ఉండగా వారితో పాటు గిరిజనేతరులు కూడా పోడు చేసుకొని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా లక్ష ఎకరాలకు పై చిలుకే పోడు రైతులు సాగుచేసుకుంటున్నారు. వీరందరికి ఆర్ఓఎఫ్ఆర్ కింద పట్టాలిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం గత వారం రోజులుగా సర్వే నిర్వహిస్తుంది. నల్లకోటు వేసుకొని న్యాయం చేయాల్సిన మరికొందరు ఎకరాకు రూ. 25 వేల చొప్పున ఇవ్వనటికే కోట్లాది రూపాయలు వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది. పోడు భూములను హక్కు పత్రాలు వచ్చేది లేనిది తెలియని అయోమయంలో ఉన్న రైతులను ఆసరా చేసుకొని వసూలు పాల్పడుతున్నట్లు సమాచారం. 2005 నుండి 2022 వరకు పోడు చేసిన భూములకు హక్కు పత్రాలు ఇప్పిస్తామని ప్రతి మండలంలో, గ్రామాల్లో దళారులు చేరి వసూళ్లకు పాల్పడుతున్నారు. వెంకటాపూర్ మండలంలోని చక్రవర్తి జంగిల్ తో పాటు అడవిరంగాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బండ్లపాడు భూములపై ఉన్న సమస్యలను చట్టపరంగా తొలగించి పట్టాలిప్పించేందుకు కొంతమంది వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇదిలాగే కొనసాగితే వసూల్ రాజాలు అమాయక ప్రజలను మోసం చేసి వారిని నిలువుదోపిడి చేసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరికి డబ్బులు ఇవ్వకుండా ఉండాల్సి ఉంది. సంబంధిత అధికారులు సైతం దీనిపై దృష్టి పెట్టి రైతులను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత కూడా ఉంది.

# ప్రాణం తీసిన పిడుగు

(మొదటి పేజీ తరువాయి..)

కొరివి మండలం మొగిలివర్ర శివారు జగ్గతండాకు చెందిన భూక్యఉస్సేన్ (38) మిరపతోటలో అరక దున్నుతుండగా (తోటలో పాటు చేస్తుండగా) ఒక్కసారిగా వర్షం రావడంతో ఉరిమి రైతు నెత్తిమీద పిడుగు పడటంతో ఆరైతు అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి బార్య ఇద్దరు పిల్లలు. గుడూరు మండలంలోని లక్ష్మీపురానికి చెందిన తేజావత్ మల్సూర్(55) కుటంబ సభ్యులతో కలిసి మిరప తోటలో కలుపు తీస్తుండగా బారివర్షం రావడంతో సమీపంలో ఉన్న టేకు చెట్టుకిందకు పోయి నిలబడగా పిడుగు పడి దుర్మణం చెందాడు. మృతునికి బార్య ముగ్గురు పిల్లలు. బయ్యారం మండలంలోని కోటగడ్డ గ్రామానికి చెందిన మెస్సు కిరణ్ (24) గ్రామంలోని జంగిలి గొడ్లను (పశువులను) కాస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పశువులను ఉరుకు సమీపంలోని అడవికి తోలుకుని పోగా భారిగా వాన రావడంతో బయ్యారం పెద్దచెరువు కట్టవద్ద చెట్టుకింద నిలబడగా ఉరుములతో ఒక్కసారిగా పిడుగు పడటంతో ఆచెట్టుకిందనే చనిపోయాడు. కిరణ్ పైననే ఆదారపడి ఆకుటుంబం జీవనం సాగుతున్నది. మృతుడికి తల్లిదండ్రులు ఇద్దరు చెల్లెలు ఉన్నారు. అధికారులు ఉరుములు వచ్చినప్పుడు ఎలాంటి విదానాలు అమలు చెయ్యాలి అనేదానిపై ప్రజల్లో అవగహన కల్పించడంలో విఫలమవుతున్న కారణంగానే రైతులు పిడుగుపాటుకు బలవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందస్తుగా ప్రధానంగా రైతులతో పాటు రోజువారిగా పనులకు వెళ్లెవారికి పిడుగుల సమయంలో ఊరుబయట ఉన్న సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వార్డుల వారిగా అవగహన కల్పిస్తే పిడుగుల సమయంలో పిడుగుల బారిన పడకుండా ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుంది.

### మృతుల కుటంబాలను ఆదుకోవాలి

పిడుగుపాటుకు మృతి చెందిన కుటంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లాకార్యదర్శి విజయ్‌సారది, సిపియం జిల్లాకార్యదర్శి సాదులశ్రీను, న్యూడెమోక్రసి రాష్ట్రనాయకులు మండలవెంకన్న, ప్రజాపంథా జిల్లాకార్యదర్శి చిన్న చంద్రన్నలు డిమాండ్ చేశారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వరంగల్‌కు ఉత్తమ ర్యాంక్

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్బంగా మేయర్ మాట్లాడుతూ భారతదేశ ఉత్తరు వారసత్వ నగరంగా పేరొందిన ఓరుగల్లు నగరానికి, విశ్వవ్యాప్తంగా గుర్తింపు లభించింది. యునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీస్ (జీఎన్ఎల్సీ) కింద వరంగల్ నగరం ఎంపిక కావడం గర్వకారణమని సీఎం కేసీఆర్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో వరంగల్ నగరం అభివృద్ధి దిశలో శరవేగంగా పయనిస్తుందని మంత్రి కేటీఆర్ అభివర్ణించినట్లుగా వరంగల్ ఫ్యూచర్ సిటీగా ఎదిగేందుకు గ్లోబల్ సిటీ గుర్తింపుతో ఎదిగేందుకు దోహదం చేస్తుందన్నారు. యునెస్కో సిఎన్ఎల్సిలో సభ్యురాలిగా మేయర్ అయిన నన్ను ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానని ఆమె తెలిపారు. యునెస్కో జీఎన్ఎల్సీ ప్రపంచంలోని 200+ సభ్య నగరాల మధ్య విధాన సంభాషణ పీర్ లెర్నింగ్, సహకారాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. యునెస్కో జీఎన్ఎల్ సీలోని సభ్యురాలినైన నన్ను ఈ నెల 31న జర్మనీలో నిర్వహించే వరల్డ్ సిటీస్ డే లో పాల్గొనాలని ఆహ్వానం అందిందని తెలుపుటకు సంతోషిస్తున్నానన్నారు. ఇప్పటికే వరంగల్ ఉమ్మడి జిల్లాలోని రామప్ప ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తించింది. దీంతో ప్రపంచ పర్యాటకుల చూపు వరంగల్ పై పడింది. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రమైన ఓరుగల్లు నగరాన్ని సర్వాంగ సుందరంగా భవిష్యత్తులో నగరం స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని రానున్న రోజుల్లో వరంగల్ నగరం పర్యాటక కేంద్రంగా మారనుందని ఇక్కడికి వచ్చే పర్యాటకులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు మన జీడబ్ల్యూఎంసీ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుదామని కోరారు.

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు, తెలంగాణ జాతియా సమైక్యత దినోత్సవాలను వైభవంగా విజయవంతంగా మన జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భాగస్వాములు అయినందుకు ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలు గుర్తింపుకు చిహ్నంగా గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయం ముందు అశోక స్థూపం ఏర్పాటు చేయడం మన పాలకవర్గానికి ఎంతో గర్వకారణమని అదే విధంగా గణేష్ నిమజ్జనం, సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల నిర్వహణ సమిష్టి కృషితో విజయవంతం అయ్యాయి. ఇందుకు కృషి చేసిన నగర కమీషనర్ అన్ని విభాగాల వింగ్ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నగరంలోని 66 డివిజన్లలో టెండర్ అయిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరడం జరిగింది. ఇటీవల ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షన్ 2022 ర్యాంకుల్లో దేశవ్యాప్తంగా వరంగల్ నగరం 62వ స్థానంలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండవ స్థానంలో నిలిచిందని 2023లో నిర్వహించబోయే పోటీల్లో దేశవ్యాప్తంగా టాప్ టెన్ నగరాల్లో వరంగల్‌ను నిలిపేందుకు సమిష్టిగా కలిసి పనిచేద్దామని ఆమె తెలిపారు.

నగరంలోని 66 డివిజన్లలో వివిధ పథకాల కింద జూన్ 2021 నుంచి మంజూరు చేయబడిన పనులైన పనులైన సాధారణ నిధుల ద్వారా 2002 కోట్లతో 1463 అభివృద్ధి పనులు మంజూరు చేయబడ్డాయని ఇందులో రూ. 65.33 కోట్లతో 696 పనులు పూర్తయ్యాయని రూ. 61 కోట్లతో 224 అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని రూ. 96 కోట్లతో 543 పనులు ప్రారంభించాల్సి ఉందని తెలిపారు. పట్టణ ప్రగతి కింద మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు రూ. 16.90 కోట్లతో 16 పనులు మంజూరు చేయబడ్డాయని ఇందులో రూ. 6.6 కోట్లతో 56 పనులు పూర్తికాగా రూ. 3.7 కోట్లతో 13 పనులు పురోగతిలో ఉన్నాయని 39 అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించబడతాయని తెలిపారు. ముఖ్యంగా మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలు అరికట్టడం రోడ్ల మరమ్మత్తులు మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం విద్యుత్‌కు సంబంధించిన స్థంబాలు, వీధి దీపాల ఏర్పాటు పారిశుధ్యం పటిష్ట నిర్వహణ నగర ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించుటకు ప్రతిష్ట ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మేయర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

### పలువురు కార్పోరేటర్లు మేయర్, కమీషనర్ దృష్టికి డివిజన్ల సమస్యలు...

నగరంలోని పలు డివిజన్ కార్పోరేటర్లు తమ తమ డివిజన్లలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా పరిష్కారం కానీ సమస్యలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు అసంపూర్ణంగా మిగిలాయని నగర మేయర్, కమీషనర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. అంతే కాకుండా తుప్పు పట్టిన విద్యుత్ స్థంబాలు, విద్యుత్ వైర్లు, ముఖ్యంగా మిషన్ భగీరథకు సంబంధించిన సమస్యలు, మంచినీటి పైపుల లీకేజీలు డివిజన్లలో తీవ్రంగా ఉన్నాయని కొన్ని చోట్ల మంచినీరు కూడా రాకపోడం, అంతేకాకుండా రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని రోడ్ల మరమ్మత్తులు డ్రైనేజి నిర్మాణం అంతర్గత రోడ్లు కొన్ని కాలనీల్లో పైప్ లైన్ల ఏర్పాటు చేయాలని అంతేకాకుండా నిధులు మంజూరు అయినప్పటికీ పనులు క ఆర్యరూపం దాల్చకపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మేయర్, కమీషనర్ దృష్టికి కార్పోరేటర్లు తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కార్పోరేటర్లు వారిని కోరారు. ఈ సమావేశంలో బల్దియా కమీషనర్ పి. ప్రావీణ్య, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పోరేటర్లు, బల్దియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పబ్లిక్ హెల్త్, ఎన్‌పిడిసిఎల్, వైద్యఆరోగ్య శాఖ అధికారులు, బల్దియా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకాన్ని
# రద్దుచేయాలని కేంద్రం కుట్ర..!
### బీజేపీ కుట్రలను మనం తిప్పికొట్టాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఉపాధిహామీ పథకాన్ని రద్దుచేయాలని కేంద్రం కుట్రపన్నిందని, కేంద్రం మన రాష్ట్రంపై కక్షకట్టిందని బీజేపీ పిచ్చిమాటలను నమ్మవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జనగామలో జరిగిన ఉపాధిహామీ ఉద్యోగుల రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనంకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన అందరికి అభినందనలు తెలియచేశారు. కొన్ని విషయాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మొండిగా వ్యవహరించారని, అయినా నేను మీకు, సీఎంకు నచ్చచెప్పి మళ్లీ ఉద్యోగాలు వచ్చేలా చేశానన్నారు. కేసీఆర్ సీఎం కావడం మనఅదృష్టం అని, అన్నిరంగాలలో రాష్ట్ర రూపురేఖలు మారాయన్నారు. గ్రామాలు అభివృద్ధి కావడంలో ప్రభుత్వ ఉద్యోగాలు, సిబ్బంది, ఉపాధి ఉద్యోగుల కృషి ఎంతో ఉందని, మీ అందరి కృషి గొప్పదన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం మంచి పథకాలు అమలుచేస్తూ అభివృద్ధి చేస్తున్నదన్నారు. వేరే ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు లేవని, మన పథకాలనే కేంద్ర ప్రభుత్వం, అనేక రాష్ట్రాలు కాపీకొట్టి అమలు చేస్తున్నాయన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో కేంద్రం ఉపాధిహామీకి 25వేల కోట్ల కోత పెట్టిందని, పైగా క్రమేణా కేంద్రం ఉపాధి హామీ పథకాన్నిరద్దు చేయాలని కేంద్రం కుట్ర పన్నిందన్నారు. అందుకే పశ్చిమబెంగాల్ తరహాలో మన రాష్ట్రంలోనూ ఉపాధిహామీని రద్దు చేయడానికి కుట్ర పన్నిందన్నారు. అందుకే మన రాష్ట్రానికి 16కేంద్ర టీమ్‌లను పంపించిందని, అయినా మన దగ్గర తప్పు దొరకలేదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ ఇతర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటానని, మీ అందరిని భాగస్వాములను చేసి మీ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సీఎం కేసీఆర్ వెంట మనమంతా ఉండాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్మికవిభాగం అధ్యక్షుడు రాంబాబు, ఉపాధిహామీ డైరెక్టర్ అందెయాకయ్య, జడ్పీ సీఈవోల సంఘం అధ్యక్షుడు రాఘవేంద్రరావు, ఎంపీడీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్తయ్య, ఉపాధిహామీ జేఏసీ ప్రతనిధులు అంజన్న, నాగన్న, గంగాభవాని, టెక్నికల్ అసిస్టెంట్ల ప్రతినిధులు, ఏపీవోలు, ఈసీలు, టీఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రౌండింగ్ కాని యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

ఖమ్మం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

దళితబంధు మంజూరులో ఇంకనూ గ్రౌండింగ్ కాని యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో అధికారులతో కలెక్టర్ దళితబంధు కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజూరు యూనిట్లకు వందశాతం మొత్తం వారి ఖాతాల్లో జమ చేసినట్లు లబ్దిదారులు ఎంపిక చేసిన యూనిట్ల సేకరణకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. కార్ యూనిట్ల గ్రౌండింగ్ విషయమైన చర్యలు తీసుకోవాలని, యూనిట్ల గ్రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు. గొర్రెల యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ అప్డేట్ పూర్తి చేయాలన్నారు. గ్రౌండింగ్ అయిన యూనిట్ల నిర్వమణ విషయమై అధికారులు పర్యవేక్షణ చేయాలని, లబ్ధిదారులకు తగు సూచనలు, సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. యూనిట్ల సమస్యలు ఉంటే పరిష్కరించాన్నారు. ప్రత్యేక అధికారులు క్రియాశీలకంగా ఉండి గ్రౌండింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాల న్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జడ్పీ సీఈఓ అప్పారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి కిషన్‌రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ వేణు మనోహర్, ఇఐవిఆర్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ షెడ్యూల్ ప్రకారం అమలు పర్చాలి: కలెక్టర్

కొత్తగూడెం, అక్టోబర్ 18 - ప్రభాతవార్త:

ఎఫ్ఎల్ఎన్ షెడ్యూల్‌ప్రకారం అమలు పర్చాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. మంగళవారం పాత కొత్తగూడెంలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎఫ్ఎల్ఎన్ అమలు తీరును పరిశీలించారు. గణిత సామర్థ్యాలలో పిల్లలను పరీక్షించారు. పిల్లలు సమాధానాలు చెప్పడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు వద్ద షెడ్యూల్ లేకపోవడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం కూడా పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఆయన వెంట హెచ్ఎం కవిత, జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్లు నాగరాజశేఖర్, సైదులు, సతీష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# ముగ్గురు ఇంటి దోపిడీ దొంగలు అరెస్ట్

*వరంగల్ క్రైమ్ అక్టోబర్19 ప్రభాతవార్త:*

తమ అవసరాలకు డబ్బు అప్పుగా ఇచ్చిన వ్యక్తి ఇంటిలోనే చోరీకి పాల్పడిన ముగ్గురు దొంగలను సిసిఎస్ మిల్స్ కాలని పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్ట్, చేసారు. నిందితుల నుండి సుమారు మూడు లక్షల ఆరువై వేల రూపాయల విలువగల 65గ్రాముల బంగారు అభరణాలతో పాటు అరకిలో వెండి, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి వివరాలకు వెల్లడిస్తూ నగరానికి చెందిన ఊరుగొండ శ్రీకాంత్ 35, దేవులపల్లి రవీందర్ 40, కుడికాల సురేష్36, ఈ ముగ్గురు నిందితులు మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ పరిధిలోని దయానందకాలనీలో ఒంటరిగా నివాసం ఉంటున్న బాధితుడితో పరిచయం చేసుకోని మద్యం సేవించేందుకు బాధితుడి వద్ద



డబ్బులు అప్పుగా తీసుకోవడంతో పాటు తమతో బాధితుడికి అతని ఇంటిలోనే మద్యం తాగిస్తూ నిందుతులు మద్యం సేవించేవారు. ఇందులో భాగంగా నిందితులు ప్రణాళిక ప్రకారం బాధితుడికి బయట ప్రదేశాల్లో మద్యం తాగించి మద్యం మత్తులో వున్న బాధితుడిని ఇంటికి తీసుకువచ్చి దించి పోయే క్రమంలో నిందితులు ఇంట్లో వున్న బీరువాలోని బంగారు, వెండి డబ్బును దఫాలవారిగా చోరీ చేసారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితులు చోరీ చేసిన సోత్తును వరంగల్ బులియన్ మార్కెట్లో అమ్మేందుకు వెంకట్రామ టాకిస్ జంక్షన్ వద్ద వున్నట్టుగా పోలీసులకు సమాచారం రావడంతో సిసిఎస్ మిల్స్ కాలనీ పోలీసులు సంయుంక్తగా కల్సి నిందుతులను ఆదుపులోని తీసుకోని విచారించగా నిందితులు పాల్పడిన చోరీని పోలీసుల ముందు అంగీకరించారు. నింధితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్ అండ్ ఆపరేషన్స్ అదనపు డిసిపి పుష్పా రెడ్డి, క్రైమ్స్ ఏసిపి డేవిడ్ రాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్, శ్రీనివాస్ రావు, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ ఇతర సిబ్బందిని అభినందించి రివార్డులను అందజేశారు.

# భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

ఏఐసీసీ మాజీ అద్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను తెలంగాణ రాష్ట్రంలో విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి కాంగ్రేస్ పార్టీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, పీసీసీ సభ్యులు చల్లూరి మదు కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్ అద్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. 60 ఏళ్ల నుండి భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా గత 8 సంవత్సరాల నుండి బీజేపీ ప్రభుత్వం కులాలు, మతాల మద్య చిచ్చురేపి విద్వంసాలకు పాల్పడుతుందని అన్నారు. అంతేకాకుండా పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను పలు మార్లు పెంచి పేద, మద్య తరగతి ప్రజలపై పెనుభారం మోపిందని ఆరోపించారు. దేశంలో విద్వంసంను తట్టుకోలేక రాహుల్‌గాంధీ దేశ వ్యాప్తంగా భారత్‌జోడో యాత్రను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 23న మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ నుండి సంగారెడ్డి జిల్లా మద్నూర్ వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ యాత్రలో కాంగ్రేస్ అనుబంద సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి అజ్మీర జంపన్న, నాయకులు గద్దె సమ్మిరెడ్డి, బట్టు కర్నాకర్, వెంపటి భువన సుందర్, వెన్నపురెడ్డి మహేష్‌రెడ్డి, తూడి భాస్కర్‌రెడ్డి, కే రాజన్న, బుర్ర కోమురయ్య, బౌతు రాజేష్, పొనగంటి శ్రీనివాస్, ఐలవేని శ్రీనివాస్, కాగితోజు రమణాచారి పాల్గోన్నారు.



# మునుగోడులో బీజేపితే విజయం

*పరకాల,ప్రభాతవార్త:*

మునుగోడులో జరిగే ఉప ఎన్నికల్లో బిజేపి గెలుపు ఖాయమని పరకాల బిజేపి నియోజక వర్గ ఇంచార్జ డా.పెసరు విజయచందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిఓపతి,రాష్ట్ర అధికార ప్రతినిది కట్ట సుధాకర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మునుగోడు నియోజక వర్గంలోని చౌటుప్పల్ మండలం గుండ్లభావి గ్రామ 22 వ భూత్‌తో కార్యకర్తల సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ తన ప్రభుత్వాన్ని గెలుపించు కోవడానికి పథకాల పేరుతో మునుగోడు ప్రజలను మభ్యపెడు తున్నారన్నారు. ఇలాంటి పథకాలకు మునుగోడు ప్రజలు లొంగరని కోమటి రాజగోపాల్ రెడ్డి అంటే ప్రజలకు నమ్మకంతో కూడుకున్న వ్యక్తి అని,తెలంగాణలో గతంలో దుబ్బాకలో గాని హుజురాబాద్‌లో గాని జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు.అదేవిదంగా మునుగోడు ప్రజలు కూడా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించి మరోసారి టీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి బుద్ది చెప్తారని రాజగోపాల్‌రెడ్డికి పట్టం కట్టడం ఖాయమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ సమన్వయ కమిటి సభ్యులు గుళ్ళపల్లి రంప్రసాద్,పంధగిరి నర్సింహాగౌడ్,బీజేపి కార్యవర్గ సభ్యులు గురప్రసాద్, వీసం రమణారెడ్డి,పరకాల నియోజక వర్గ కన్వినర్ ముల్కప్రసాద్,పరకాల మున్సి పాలిటి మాజీ చైర్మన్ రాజభద్రయ్య, వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ ఏదులపురం శ్రవన్ కుమార్,కృష్ణమూర్తి, యువమోర్చా సంగెం మండల నాయకులు కాగితాల సాయికుమార్, ఆత్మకూర్ మండల ఓబిసి మోర్చా అద్యక్షులు సదానందం, వంగాల బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

*తొర్రూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎబివిపి పట్టణాధ్యక్షులు గంగాధర్ సిద్దు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఎబివిపి ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. పాఠశాలలో ఉన్న మంచినీరు ట్యాంకులో పేరుకుపోయిన నాచుతో విద్యార్థులు త్రాగునీరు త్రాగడం వలన ఎన్నో రోగాలు వస్తున్నాయన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనంలో సరైన విధంగా మెనూ అందించడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇదే పాఠశాల నుండి కాంప్లెక్స్ ద్వారా ఎన్నో లక్షల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ సౌకర్యాలలో వైఫల్యం చెందడం ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, శ్రీకాంత్, గణేష్, మహేష్, సాయి, ఉదయ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.






# పద్మశాలి కుటుంబాలకు ఉపాధి కల్పించాలి

## - పద్మశాలి సంఘ రాష్ట్ర కోకన్వీనర్ చందా మల్లయ్య

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*



ప్రభుత్వం పద్మశాలిలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పద్మశాలి సంఘ రాష్ట్ర కోకన్వీనర్ చందా మల్లయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో వేముల వెంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పద్మశాలి యువతకు అదేవిధంగా పేదరికంలో ఉన్న కుటుంబాలకు ఉపాధి కల్పించాలంటే టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటుచేయాలని, కొండా లక్ష్మణ బాపూజి విగ్రహం పట్టణ నడిబొడ్డున నెలకొల్పాలన్నారు. నిరుద్యోగులకు స్థలం, డబుల్ బెడ్‌రూం మంజూరు చేయాలని, 50 సం॥లు దాటిన నిరుపేదలకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గద్దె రవి, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, కొండాబత్తుల యాదగిరి, రామకృష్ణ, రమేష్, పట్టాభి లక్ష్మయ్య, కూరపాటి వెంకటేశ్వర్లు, శ్రీరాములు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రామప్పను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు

*వెంకటాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

ప్రపంచ ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయాన్ని ట్రైనీ ఐఏఎస్‌ల బృందం మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ పూజారులు వారికి సాదరంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయం గైడ్ వెంకటేష్ వారికి రామప్ప ఆలయం విశిష్టతను, శిల్ప సంపద గురించి వివరించారు. ఈ సందర్భంగా వారి వెంట వెంకటాపూర్ తహసీల్దార్ మంజుల ఉన్నారు.

# పరిశుభ్రమైన నీటిని అందించడమే లక్ష్యం

## -పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత -తిరుపతి

## -మిషన్ భగీరథ నీటినే త్రాగాలి..

## -యువకులతో కలిసి వాటర్ ట్యాంక్ పరిశీలన

*పలిమెల, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

పలిమెల గ్రామ పంచాయతీ ప్రజలకు పరి శుభ్రమైన త్రాగు నీటిని అందించడమే లక్ష్యమని పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత- తిరు పతి అన్నారు. ప్రజలు మిషన్ భగీరథ నీటినే త్రాగాలనే ఉద్దేశ్యంతో అవగా హనలో భాగంగా గ్రామ ంలోని యువకులతో మంగళ వారం వాటర్ ట్యాంక్ పరిశీలన కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈసందర్భంగా త్రాగునీటిపై పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు సూరిబాబు, యూత్ సభ్యులు జనగామ మధు, భాస్కర్, అశోక్, రవీందర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లోకపేట శివారులో పులి సంచారం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ఎలిగేడు మండలం లోకపేట ఉస్సా మియా వాగులో పులి అడుగులు కనబడడంతో రైతులు ఆందోళన గురైనారు మంగళవార ప్రొద్దున రైతులు తమ పొలాల వద్దకు వెళ్లడంతో పులి అడుగులు గుర్తించి సర్పంచి దేవర్నేని ప్రభావతికి సమాచారం ఇవ్వగా పెద్దపల్లి సెక్షన్ ఆఫీసర్ మంగిలాల్ ఉస్సానియా వాగు వద్దకు వచ్చి అడుగులను పరీక్షించి పులి అడుగులేనని నిర్ధారించాడని సర్పంచ్ తెలిపారు. ముప్పిరితోట,లోకపేట,కొదురుపాక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.






# ఆర్టీసి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-డి.ఎం. కే. సత్యనారాయణ**



**సంగెం, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రయాణికులకు కల్పించిన ఆర్‌టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, వరంగల్ జిల్లా 2 డిపో మేనేజర్ కే. సత్యనారాయణ కోరారు. సంగెం మండల పరిధిలోని గవిచర్ల గ్రామంలో నిర్వహించిన ప్రజల వద్దకు ఆర్‌టీసీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రయాణికులనుద్దేశించి డిపో మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్‌టీసీ సంస్థ ప్రయాణికుల రక్షణే ఆర్‌టీసీ ధ్యేయంగా పనిచేస్తు వారిని సురక్షితంగా తీసుకెళ్లి వారి వారి గమ్యస్థానాలకు చేరవేసే భాధ్యతగా ఆర్‌టీసీ సంస్థ పనిచేస్తుందన్నారు. ప్రయాణికుడు ఎక్కడ ఆపితే అక్కడే దిగే విధంగా, ఎక్కే విధంగా అలాంటి సౌకర్యం కల్గించిందని ప్రైవేటు వాహనాల్లో ప్రయాణిస్తే ప్రయాణికులకు ఎలాంటి భద్రత గాని ఇన్సూరెన్స్ గాని మహిళలు, ఆటోల్లో జీపుల్లో కార్లల్లో ఒంటరిగా ప్రయాణించే గ్యారంటీ లేకుండా పోయిందని ఇలాంటి వాహనాల్లో ఒంటరిగా ప్రయాణించే మహిళలపై జరిగిన ఎన్నో అసాంఘిక సంఘటనలు, చూరగొన్నామని, అదే ఆర్‌టీసీ వాహనంలో ప్రయాణిస్తే నిర్భయంగా నిబ్బరంతో ఎంతో రాత్రి అయినా వారి గమ్యానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. అందుకోసం ప్రతి ప్రయాణికుడు ఆర్‌టీసీ బస్సులో ప్రయాణించి నష్టాల్లో ఆర్‌టీసీ లాభాలవైపు తీసుకురావాలని, ఆయన కోరారు. అనంతరం వరంగల్ నుంచి వయా గవిచర్ల తీగరాజుపల్లి, నెక్కొండ మీదుగా, మహబూబాబాద్ నుండి వయా తీగరాజుపల్లి, గవిచర్ల వరంగల్ హన్మకొండ మీదుగా హైదరాబాద్ వరకు వెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను, తీగరాజుపల్లిలో స్టేజ్‌గా సౌకర్యం కల్పించాలని, హన్మకొండ నుంచి వయా గవిచర్ల తీగరాజుపల్లి మీదుగా నడిచే సర్వీస్ రద్దు చేయడంతో మళ్లీ బస్సును పుణరుద్ధరించాలని, చివరి, రాత్రి బస్సు సమయాన్ని 7.30 గంటలకు కాకుండా 8 గంటల వరకు సమయాన్ని పెంచాలని వరంగల్ నుంచి వయా గవిచర్ల, నెక్కొండ మీదుగా నర్సంపేటకు వరంగల్ వయా ఊకల్, సంగెం తీగరాజుపల్లి, పర్వతగిరి మీదుగా తొర్రూర్ వరకు బస్సు సర్వీసులను నడపాలని ప్రయాణికుల కోరిక మేరకు స్పందించిన డీఎం ప్రయాణికుల సూచన మేరకు హైదరాబాద్‌కు నడిచే ఎక్స్‌ప్రెస్‌ను తీగరాజుపల్లి వద్ద స్టేజ్‌ని కల్పిస్తామని రాత్రి సమయాన్ని పొడగిస్తామని ప్రయాణికులు కోరిన అవసరాలను తీరుసానతమని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దొనికన రమా శ్రీనివాస్, ఉప సర్పంచ్, చెన్నూరి యాకయ్య, ఎంపీటీసీ సంపత్ రెడ్డి, డిపో అసిస్టెంట్ మేనేజర్ నాజీయా సుల్తానా సీఆర్‌సి కే. శ్రీధర్ బాబు, గట్ల శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి కిరణ్ వార్డు మెంబర్ కే. పద్మా నాయకులు కొంతం వేణు, కారోబార్ దొనికన వెంకటేశ్వర్లు, తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సిఎండి ని కలిసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల, ప్రభాతవార్త**



వరంగల్ పర్యటనలో భాగంగా కాకతీయ వస్త్ర పరిశ్రమ ప్రదర్శనకు వచ్చిన జెన్‌కో ట్రాన్స్‌కో సిఎండి డి.ప్రభాకర్ రావును హన్మకొండ ట్రాన్స్‌కో అదితి గృహంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జెన్‌కో ట్రాన్స్‌కో సిఎండి డి.ప్రభాకర్‌రవావు,ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి ఏ,గాపాల్ రావు,టిఎస్ ఐఐసి వైస్ చైర్మన్ ఎండి నర్సింహారెడ్డిలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కాకతీయ మేగా వస్త్ర పరిశ్రమలో నిర్మాణం చేపట్టనున్న 220 కె.వి సబ్ స్టేషన్,దామెర మండల పులుకుర్తి దేవాదుల పంప్ హౌజ్ నుండి కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న 220 కెవి టవర్ లైన్‌ల గురి ంచి చర్చించారు.టవర్ లైన్ నిర్మాణంలో రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలని సిఎండిలను ఎమ్మెల్యే కోరారు.ప్రస్తుతం చేపట్టనున్న టవర్‌లైన్ సబ్‌స్టేషన్ ఏర్పాటు పనులు త్వరతిగతిన పూర్తి చేసేలా అధికారులకు అదేశాలివ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో ఎన్‌పిడిసిఎల్ డైరెక్టర్లు బి.వెంకటేశ్వర్‌రావు, గణపతి, సంధ్యారాణి, మోహన్‌రెడ్డి, డివిజనల్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ కలెక్టర్‌ను ఆశ్రయించిన రైతులు

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామానికి చెందిన కత్రం పుష్పరాజు మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. మధుసూదన్‌రావును స్వయంగా కలిసి లిఖితపూర్వకంగా భూవివాద సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. 2017న18 సంవత్సరంలో తమ సిబ్బంది పొరపాటున ఇట్టి భూమిలో కొంత భూమిని 1 ఎకరం 13 కుంటల భూమిని భూమికి పట్టాదారునిగా పేరు నమోదు చేసి పట్టా ఇచార్చరని, జరిగిన పొరపాటుపై విచారణ జరిపి తమ భూమిని ఇప్పించాలని కోరారు. సుమారు 80 సంవత్సరాలుగా తమ పూర్వీకుల నుండి ఈ రోజు వరకు తరతరాలుగా మాకు వారసత్వ రీత్యా స్వాధీన అనుభవ పూర్తి యాజమాన్య హక్కు భక్తుములు కలిగి నిర్వివాదమైందని ఎవరికి ఎప్పుడు మూము కాని, మాతల్లిదండ్రు కాని, మా పూర్వీకులు కాని అన్యాక్రాంతం చేయలేదు. విక్రయించలేదు,కనీసం తాకట్టు కూడా పెట్టలేదని తెలిపారు. దయుంచి జరిగిన పొరపాటును సరిదిద్ది పట్టా మార్పు చేయించగలరని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాలమహానాడు సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రం,జిల్లా అధ్యక్షులు కొట్టె సుధాకర్, నాయకులు కామ ప్రభాకర్, కొరివి దయానంద్, పేతురు, కుమ్మరి వీరబాబు,ఏసురత్నం, తలారి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడు కొత్త నోములు లేవు

**పరకాల, ప్రభాతవార్త**



అమవాస్య రోజున సూర్యగ్రహణం ఉన్నందున యేడాది కొత్త నోములకు అవకాశం లేదని పరకాల భవాని కుంకమేశ్వర స్వామి అర్చకులు కోమాళ్ళపల్లి సంపత్‌కుమార్‌శర్మ తెలిపారు. మంగళవారం ఆలయచైర్మన్ గందె వెంకటేశ్వర్లుతో కలిసి మాట్లాడుతూ అక్టోబర్ 24న సోమవారం నరక చుతుర్దశి హారతులు, ధనలక్ష్మి పూజలు చేసుకోవాలన్నారు. 25న సూర్య గ్రహణం ఉన్న నేపధ్యంలో కేదారేశ్వర వ్రతాలు చేసుకోవడానికి అవకాశం లేదన్నారు. 26న ఎప్పటి మాదిరిగానే వ్రతాలు ఆచరించుకోవాలని సూచించారు. ఈ యేడాది శుక్ల మౌఢ్యమి(మూడము) ఉన్నందున కొత్త నోములకు అవకాశం లేదని, కొత్త జంటలకు పండగ రోజున కొత్త బట్టలు పెట్టడం సరైంది కాదన్నారు. సాంప్రదాయ పద్దతులను అనుసరించి సంక్రాంతి లేదా ఇతర పర్వదినాల్లో కొత్త అల్లుళ్లకు బట్టలు పెట్టుకోవాలని సూచించారు.

# మతిస్థిమితం లేని అమ్మాయిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**మధిర, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

మధిర పట్టణంలోని స్టేషన్‌రోడ్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓఅమ్మాయిని రక్షించిన మధిర పోలీసులు వారి తల్లిదండ్రులకు మంగళవారం అప్పగించారు. ఇందుకు సంబంధించి మధిర సీఐ వడ్డేపల్లి మురళి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... సోమవారం సాయంత్రం సమయంలో పట్టణంలోని స్టేషన్ రోడ్డు సమీపంలో గల సుశీల కళాశాల ప్రాంతంలో అనుమానస్పదంగా కనిపించిన అమ్మాయిని బ్లూ కోర్టు సిబ్బంది గుర్తించారు. సదరు అమ్మాయికి మతిస్దిమితం సరిగా లేదని గుర్తించిన పోలీసులు ఆమెను మధిర పట్టణ పోలీస్ స్టేషన్‌కి తీసుకువచ్చి ఆమె ఆచూకీ కోసం విచారించారు. మతిస్దిమితం సరిగా లేనందున వివరములు సరిగా చెప్పలేకపోయింది. సోమవారం రాత్రి బాలికను స్దానిక రామకృష్ణ ఫౌండేషన్ వారి సహాయ సహకరాలతో రాత్రి ఆశయం కల్పించారు. కాగా సదరు బాలికకు సంబంధించిన వివరాలను తెలుసుకునే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారాన్ని చేరవేసినట్లు సీఐ తెలిపారు. పోలీసు శాఖలో ప్రస్తుతం ఉన్న అత్యాధునిక టెక్నాలజీ ద్వారా ఆమెది నిజామాబాద్ జిల్లా, వెర్నీ మండలం, మోస్త్ర గ్రామంగా గుర్తించడం జరిగిందన్నారు. వెంటనే అక్కడి పోలీసులకు సమాచారం ఇవ్వగా, అప్పటికే అక్కడ కిడ్నాప్ కేసు నమోదు అయిందని తెలిసిందని పేర్కొన్నారు. సదరు అమ్మాయి తల్లిదండ్రులు వర్ని పోలీసులు మధిర స్టేషన్‌కు మంగళవారం రాగా, ఆమె తల్లిదండ్రుల సమక్షంలో వర్ని పోలీస్ స్టేషన్ వారికి అప్పగించడం జరగిందని సీఐ మురళి తెలిపారు. ఈ కేసు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేసును చేదించిన మధిర టౌన్ ఎస్సై స్వప్నను బ్లూ కోల్‌నడ సిబ్బంది జి ప్రసాద్, హోంగార్డు మల్లికార్జున్‌లను రామకృష్ణ పౌండేషన్ వారిని సీఐ ఓ మురళి అభినందించారు.

# రూరల్ ఎంఈవోగా శ్రీనివాస్

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

రూరల్ మండల విద్యాశాఖ అధికారిగా శ్రీనివాస్‌ను నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొణిజర్ల, చింతకాని మండలాల్లో పనిచేస్తున్న శ్రీనివాస్‌కు రూరల్ మండల బాధ్యతలు కూడా అప్పగించారు. ఈ సంధ్బంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్‌లతో కాంప్లెక్స్ సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా మానటరింగ్ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.



# 14వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 18 – ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వార్డులో దళితబంధు సంక్షేమ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందుకున్న లబ్దిదారుని సౌండ్ సిస్టం, డెకరేషన్ షాప్ ఓపెనింగ్ చేశారు. ఆ



తర్వాత కౌన్సిలర్ అఫ్జల్ ఉన్నీసా బేగంతో కలిసి వార్డులో రూ.8.19 లక్షలతో మున్సిపాలిటీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంప రజాక్, కమిషనర్ నవీన్, వైస్ చైర్మన్ దామోదర్, ఏఈ సాహితి, కాసుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులతో విడదీయరాని బంధం

**- నల్లమణి సీమలో 58 సంవత్సరాలుగా అనుబంధం**
**- సింగరేణి డైరెక్టర్ పదవీ నిరాకరించిన నిఖాలసైన నేత**
**- నా ఎత్తు బంగారం ఇచ్చినా పార్టీ మారనని తేల్చి చెప్పి ఎర్ర జెండా వీడలేదు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

నల్లమణి సీమలో ఎందరో మహానుభావులు. వారి జీవితాలను త్యాగం చేసిన ఘనత వారికే సొంతం. సింగరేణి కార్మిక ఉద్యమ చరిత్రలో ఘనత వహించింది ఎర్ర జెండా అని చెప్పవచ్చు. నిజాం నవాబు కాలం నుంచి కార్మికుల హక్కుల కోసం పోరాటాలు సాగిస్తుంది ఈ ఎర్ర జెండా. అనేక మంది అమరులైన కార్మిక ఉద్యమ చరిత్ర కలిగిన సిపిఐ మాతృ సంస్థ అయిన ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌కు సింగరేణిలో సుదీర్ఘ చరిత్ర ఉంది. ఆ సంఘానికి నాయకత్వం వహించిన వారిలో అనేక మంది ఉన్నప్పటికీ యెర్రల గట్టయ్య (వై.గట్టయ్య)ది కూడా చెప్పుకోగద్ద చరిత్ర. 1965 నుంచి ఇప్పటికీ ఆయన ఎఐటియుసి అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 58 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆయన కార్మిక నాయకునిగా స్వర్గీయ మాదిరెడ్డి భాస్కర్ రావు, మనుబోతుల కొంరయ్య లాంటి విచక్షణ గలిగిన నాయకత్వంలో పని చేసిన గట్టయ్య ఏనాడు అవినీతికి పాల్పడలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే భారత కమ్యూనిస్టుల చరిత్రలో సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లిన పుచ్చలపల్లి సుందరయ్య,చ గవర్నమెంట్ ఆసుపత్రిలో చివరి దశలో చికిత్స పొందిన భద్రాచలం మాజీ ఎంపీ సోడె రామయ్య లాంటి వారి నాయకత్వ లక్షణాలను ఉత్తమ స్వభావాలు గల వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న వై.గట్టయ్య లాంటి నాయకులు ఈ కాలంలో చాలా అరుదుగా ఉంటారు. సింగరేణి కాలరీస్ సంస్థలో 1998లో కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించగా, మొదటి సారిగా సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఎఐటియుసి గెలుపొందారు. అప్పుడు ఉన్న సింగరేణి సంస్థ చైర్మన్, సింగరేణి సంస్థ డైరెక్టర్ స్థాయి హోదాలో ఉండాలని ఆహ్వానించారు. కానీ అప్పుడు ఎఐటియుసి సంఘానికి అధినేతగా ఉన్న గట్టయ్య ఆ పదవీ హోదా నిరాకరించాడు. కార్మిక హక్కుల సాధన కోసం యూనియన్ పని చేస్తుందని ప్రకటించిన గొప్ప నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తి గట్టయ్య అని చెప్పవచ్చు. అలాగే కార్మిక నాయకుడిగా అనేక సందర్భాల్లో సమ్మెలు, ధర్నాలు, నిరాహార దీక్షలు, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు, ఇలా ఆయన ప్రయాణంలో ఇంకా పోలీసుల అరెస్టులు, జైలు పాలు కావడం, సరైన సమయానికి తిండి లేక ఎన్నో సందర్భాలలో ఉపవాసం ఉండటం ఇలాంటి పరిస్థితులలో తన ఆరోగ్యం దెబ్బ తిని అనారోగ్యం పాలైనట్లు గట్టయ్యను కలిసిన 'వార్త' విలేఖరికి ఆయన జీవితం గురించి వెల్లబోసుకున్నారు. ఇస్తామన్న కానీ గట్టయ్య



పట్టించుకోలేదు. ఎర్ర జెండాను విడేది లేదని స్పష్టంగా చెప్పారు. సింగరేణిలో సుమారు 35 సంవత్సరాలు ఆయన అధినాయకత్వంలో కార్మికులకు అనేక సౌకర్యాలు, హక్కులు సాధించారు. ప్రస్తుతం కార్మికులకు వర్తిస్తున్న లాభాల వాటా కూడా గట్టయ య్య నాయకత్వంలో ఆనాడు 10శాతం వాటా ఒప్పందం ఆయన కుదిర్చిన ఘనతగా చెప్పవచ్చు. ప్రస్తుతం గట్టయ్య యూనియన్ నుంచి స్వచ్ఛంద విరమణ పొందారు. యూనియన్ ఆయన పోషణ బాధ్యతలు ఎఐటియుసి తీసుకోవడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన ఆరోగ్యానికి సింగరేణి సంస్థ ఉచితంగా వైద్యం ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి సంస్థ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మికులు, అధికారుల కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నారు.

# కోల్‌బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ టిక్కెట్లు ఎన్‌టియుసికే కేటాయించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా విస్తరించున్న ఆరు జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్‌టియుసి కార్మిక సంఘం నాయకులకే కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కేటాయించాలని కోరుతున్నట్లు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు జి.సంజీవ రెడ్డికి ఒక వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలోని అసెంబ్లీ నియోజక వర్గాల్లో సింగరేణి కార్మిక కుటుంబాలు అత్యధిక శాతం ఉన్నందు వల్ల కార్మిక నాయకులకు టికెట్ కేటాయిస్తే గెలిచే అవకాశాలుంటాయని ఆయన ఐఎన్‌టియుసి నాయకత్వానికి వివరించినట్లు చెప్పారు. అయితే ఐఎన్‌టియుసి అధ్యక్షులు బి.సంజీవ రెడ్డి కూడా తమకు సానుకూలంగా వ్యవహరించారని, కోల్‌బెల్ట్ ఏరియాలో కనీసం మూడు స్థానాలకు ఐఎన్‌టియుసి నాయకులకే టిక్కెట్లు కేటాయించేందుకు పార్టీ అధి




నాయకులతో మాట్లాడి ఇప్పిస్తానని చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జి.ధర్మపురి, కె.సదానందం, తాటి రాజయ్య, పసునూటి రాజేందర్‌తోపాటు శ్రీరాంపూర్, భూపాలపల్లి, ఏరియాకు ప్రతినిధులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తగ్గించి పాత పద్ధతిని కొనసాగించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తగ్గించి పాత పద్ధతిని కొనసాగించాలి వర్త వ్యాపార వాణిజ్య సమాఖ్య పెద్దపల్లి నాయకులు సయ్యుద్ మస్రత్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వర్తక వ్యాపార వాణిజ్య సమాఖ్య పెద్దపల్లి ఆధ్వర్యంలో పెంచిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తగ్గించాలని, పాత పద్ధతితో కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణలకు వినతి సమర్పించారు. కార్యక్రమంలో సయ్యుద్ మస్రత్, బాల కిషన్, ఐకోటియా, వేముల రామూర్తి, మంథని నర్సింగ్, కమల్ శారద, ఫన్ శ్యామ్, శ్రీనివాస్, మన్మోహన్, తబరేజ్, ఎండి.మొహీద్, ఎండి.రఫ్యా, వీరయ్య, లక్ష్మీనారాయణ, మలహల్ రావు, మహేందర్, మజ్జు, శంవాజ్, హైటెక్ శ్రీనివాస్, సయ్యుద్ అబ్బు తదితరులున్నారు.

## విద్యార్థులకు స్కూల్ బెల్ట్‌ల పంపిణీ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వసుంధర విజ్ఞాన వికాస మండలి వర్కింగ్ ప్రెసిడెంట్ కట్కూర్ శంకర్ కుమారుడు వర్ధన్ సాయి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మంగళవారం స్కూల్‌బెల్ట్‌లను ప్రధానోపాధ్యాయుడు కమలాకర్ రావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వసుధం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చదువు వెంకట్ రెడ్డి, అక్ష స్ఫూర్తి అధ్యక్షుడు డి.నాగరాజు, ఉపాధ్యాయులు దశరథం, గంగారాం, అనిత తదితరులున్నారు.




## రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 18, ప్రభాతవార్త:



కేయూ మొదటి గేట్ వద్ద యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు భారత్ జోడో యాత్రపోస్టర్ విడుదల చేశారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు ఈనెల 23వ తేదీన భారత్‌జోడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా భారత్ జోడో యాత్రలోనిరుద్యోగులు విద్యార్థులు రాహుల్‌గాంధీ గారికి మద్దతుగా జాతి ఐక్యతకోసం భారత్‌జోడో యాత్రలో పాల్గొని విజయవంతం చేసి తెలంగాణ యువకుల బలం చూపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మోహియుద్దీన్, పశ్చిమ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటపవన్, టీపీసీసీ సోషల్‌మీడియా రాష్ట్ర కార్యదర్శి నేహాల్, దీపక్‌రెడ్డి, కుడుముల సాయిరామ్‌యాదవ్, వేల్పుల రవియాదవ్, సిరబోయిన సతీష్, శ్రీధర్‌యాదవ్,యూత్‌కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దూరవిద్య డిగ్రీ పరీక్షలలో నలుగురు డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 18, ప్రభాతవార్త:

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ పరీక్షలలో నలుగురు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.



## క్వార్టర్లనువిస్తృతంగా పరిశీలించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని ఉద్యోగులు నివసిస్తున్న కంపెనీ క్వార్టర్స్‌ను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అధికారులతో కలిసి విస్తృతంగా పరిశీలించారు. ముందుగా ఎస్‌టి 2 షిరె ౘ క్వార్టర్స్‌ను, ఎస్‌టి 2 ఓల్డ్ షిర్కే, ఎస్సీ టైప్ క్వార్టర్స్, టి1 క్వార్టర్స్, మహాత్మ గాంధీ నగర్ మిలినీయం టైప్ క్వార్టర్స్‌ను పరిశీలించి అక్కడ నివసిస్తున్న ఉద్యోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, అఫీషియేటింగ్ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ సురేష్‌బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.




## బదిలీలో పదోన్నతులపై జాప్యం తగదు

**- జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి**



**చెన్నారావుపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల బదిలీలను పదోన్నతులపై రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలను మంగళవారం సందర్శించి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. అంతేకాక పదోన్నతులపై బదిలీలు ఎలాంటి స్పందన రావడం లేదన్నారు. దీంతో ఎంతోమంది సీనియర్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు నష్టపోయే ప్రమాదముందన్నారు. అంతేకాక నేటికీ కరువు భత్యం మూడు విడతల మంజూరు నిలిచిపోయిందన్నారు. వీటితో పాటే ఉపాధ్యాయులకు సంబంధించిన బిల్లులు ఈకుబేర్‌లో నిలిచిపోయాయన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాక శ్రీనివాస్, మండల బాధ్యులు పున్నం కొమురయ్య, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓంకార్ వర్ధంతి వేడుకలు




**నర్సంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మద్దికాయల ఓంకార్ 14వ వర్ధంతి వేడుకలు మండలంలోని మాదన్నపేట గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతిని పురస్కరించుకొని ఎంసిపిఐయు డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆధ్వర్యంలో ఓంకార్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో కమ్యూనిజానికి, ప్రజా పోరాటాలకు ఓంకారు మారుపేరుగా నిలిచారన్నారు. బడుగు, బలహీన రైతాంగానికి అండగా నిలిచి ఎన్నో ఉద్యమాలు చేపట్టారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, పంచాయితీ కార్యదర్శి అనుమాల రమేష్, సహాయ కార్యదర్శి గాదగోని బాబు, కేశెట్టి శ్రీనివాస్, రాజమౌళి, నర్సయ్య, సాంబయ్య, రాజయ్య, రాజేందర్, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

## పోడు సర్వేను పరిశీలించిన ఎంపీపీ

**అశ్వాపురం, అక్టోబర్18, ప్రభాతవార్త.** మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన ఎలకలగూడెంలో నిర్వహిస్తున్న పోడు సర్వేను మంగళవారం ఎంపీపీ ముత్తినేని సుజాత పరిశీలించారు.సరియైన రహదారి మార్గం లేనప్పటికీ,ఎంపీపీ వాగులు దాటి పోడు సర్వేచేస్తున్న రికార్డులను,భూములను పరిశీలించి,సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కె ఖదీర్,ఎలకలగూడెం ఉపసర్పంచ్ బూరక అశోక్,కమిటి సభ్యులు,ఫారెస్ట్ అధికారులు,పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

## పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**నెక్కొండ,ప్రభాతవార్త** నెక్కొండ మండల కేంద్రంలో పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న విద్యావ్యవస్థకు అనుగుణంగా ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను కల్పిస్తుందని ఉపాధ్యాయులు కూడా మారుతున్న విద్యావ్యవస్థకు అనుగుణంగా విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు నష్టం కలగకుండా ఉపాధ్యాయులను తరగతి గదులకు పరిమితం చేస్తున్న ఏకైక సంఘం పీఆర్టీయు అని అన్నారు. ఉపాధ్యాయులు వారి సమస్యలను పరిష్కరించేందుకు సంఘాల్లో సభ్యత్వం పొందాలని అన్నారు. పదోన్నతులు పొందడంతో పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు ముందు ఉండడంలో ఎంతో గర్వకారణమన్నారు. నూతన జీవోలను అమలుపరచడం పీఆర్టీయుతోనే సాధ్యమన్నారు. ఈ సమావేశంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈదునూరి రవిందర్ రెడ్డి, సామల పట్టాభి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపోలు యాకయ్య, శ్రీధర్‌రెడ్డి, ఎంఈవో రత్నమాల, పీఆర్టీయూ అధ్యక్ష కార్యదర్శులు మాలోతు ప్రతాప్‌సింగ్, కర్ర యాకూబ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రంగారావు, శ్రీధర్, ఉదయశ్రీ, జ్యోతి, లక్ష్మి, బానోతు భిక్షపతి, యేగేందర్, బండి భాస్కర్‌రెడ్డి, రామారావు, డి.శ్రీనివాస్, బానోతు సూరజ్, రవింద్రనాథ్, అనిత, ఐలయ్య పాల్గొన్నారు.

## కోవిడ్ ఎక్స్‌గ్రేషియా రూ.15లక్షల చెక్కు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్18:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తూ కోవిడ్ బారిన పడి మృతి చెందిన సిద్దోజు దయాకర్‌కు సింగరేణి సంస్థ యాజమాన్యం మంజూరు చేసిన రూ.15లక్షల కోవిడ్ ఎక్స్‌గ్రేషియా చెక్కు మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులకు ఏరియా జీఎం జి.వెంకటేశ్వర‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఏరియా అధికారులు ఎండి రజాక్‌పాషా, పిఐరాల్, ఎస్.రమేష్, అనురాధ, సింగు శ్రీనివాస్, ఠాకూర్ టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీ గిరిజన గ్రామాల్లో పర్యటించిన ఢిల్లీ బృందం



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్18:** మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామాలు విప్పల గుంపు, రేగుల గండి గ్రామాల్లో మంగళవారం ఐసీఎంఆర్, ఎన్ఐఎంఆర్ ఢిల్లీ బృందం పర్యటించింది. ఆయా గ్రామాల్లో మలేరియా నిర్మూలనలో భాగంగా తీసుకుంటున్న చర్యలను బృందం అధికారులు పరిశీలించారు. దోమల మందు పిచకారి ఎలా జరుగుతుందని, ఆర్‌డిటీ, ఏసీటీ కిట్ ఎలా పని చేస్తుందని ప్రత్యేకంగా ఆర్‌డిటీ టెస్టు చేస్తూ రక్త నమూనా సేకరించారు. ఈ కార్యక్రమంలో రీసర్చ్ అసిస్టెంట్ సోంటి టెక్నీషియన్స్ పాన్‌దేవ్, మిథున్, గణేష్, ఏఎంఓ గొంది వెంకటేశ్వర్లు, సీహెచ్ఓ వెంకటేశ్వరరావు, లింగ్యానాయక్, పుష్పరాణి, జానకి, రాంప్రసాద్, సుజాత, లక్ష్మీ, కౌసల్య, సుమా, విజయ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను నిర్లక్ష్యం చేయవద్దు



**చెన్నారావుపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త** విద్యార్థులు ఆరోగ్యానికి సూచికగా నిలిచే వ్యక్తిగత పరిశుభ్రతను నిర్లక్ష్యం చేయవద్దని నర్సంపేట డిప్యూటీ కార్యాలయం హెల్త్ ఎడ్యుకేటర్ మార్త అన్నారు. ఈ మేరకు మండలంలోని సూరిపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఆర్బీఎస్‌కె కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలన్నారు. ఆరోగ్యవంతులుగా ఉంటేనే చదువులో రాణిస్తారన్నారు. ముఖ్యంగా బాలికలు తమ నెలసరి సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్‌కె వైద్యురాలు రవళి, సిబ్బంది జులేకా, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్‌షాప్‌లో వార్షిక రక్షణ పక్షోత్సవాలు

**కొత్తగూడెం, అక్టోబర్ 18 – ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు రక్షణ సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జక్కం రమేష్, కన్వీనర్ దామోదర్‌రావు, ఏజీఎం రఘురాంరెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఏఎస్‌వో కోటిరెడ్డి, ఇన్స్పెక్షన్ టీమ్ మెంబర్లు కరీముల్లా, పీఈ నటరాజ్ ప్రసాద్, కృష్ణారావు, ప్రవీణ్‌కుమార్, హెచ్‌వోడీ శ్రీకాంత్, శంకర్, బోడా శంకర్, టి.అనీల్, ఉపేందర్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలు పంపిణీ

**సుజాతనగర్, అక్టోబర్ 18 – ప్రభాతవార్త:**



సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద సుజాతనగర్ తహసీల్దార్ సునీల్‌రెడ్డి చేతుల మీదుగా ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద సర్పంచ్ సీకా కృష్ణవేణి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం గరీబ్‌పేట పంచాయతీలోని గరీబ్‌పేట చెరువు, నల్లకుంట చెరువు, నాయకులగూడెంలోని పోలయకుంట చెరువు, సీతంపేటలోని కప్పలరాయి కుంట, బేతులవాగు చెరువు, ఎర్ర చెరువు, రాఘవాపురంలోని మొండికుంట చెరువు, సంతోష్‌కుంట చెరువు, కోమటిపల్లిలోని తాటిభద్రయ్య కుంట చెరువుల్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో వందశాతం రాయితీపై 35 నుంచి 40 మిల్లీమీటర్ల సైజు ఉన్న చేప పిల్లలను ఐదు పంచాయతీల్లోని 9 చెరువులకు 1,33,500 చేప పిల్లలను అందించారు. తహసీల్దార్ సునీల్‌కుమార్‌రెడ్డి, మత్స్యశాఖ అధికారి వీరన్న, సీతంపేట సర్పంచ్ గుగులోత్ పద్మ, ఎంపీడీవో సూపరింటెండెంట్ యాకూబ్, సిబ్బంది అనీల్, కోటేశ్వరరావు, భార్గవ్‌లు పాల్గొన్నారు.

# భూముల సర్వే సక్రమంగా ఉండాలే ...!!

**-ఏజెన్సీ అభివృద్ధికి ఇదే పెద్దపీట**

**-అధికారులంతా అప్రమత్తంగా ఉండాలే ..**

**-రైతుల వద్ద నుండి ఎలాంటి సమస్యలు తలెత్తవద్దు**

**-ఏ సమస్య ఉన్నా జిల్లా అధికారులకు చెప్పాలే ..**

**-కామారం సర్పంచ్ రేగ కళ్యాణి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహణ**

**-గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి కిష్టియానా జడ్‌ఛాంగ్తూ**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతంలో వెనుక బడిన ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం అభివృద్ధికి పోడుభూముల కోసం ప్రభుత్వం చేపట్టిన సర్వే సమగ్రంగా ఉండాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి కిష్టియానా జడ్‌ఛాంగ్తూ అన్నారు. తాడ్వాయి మండలం కామారం గ్రామాన్ని సందర్శించారు. సర్పంచ్ రేగ కళ్యాణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఏజెన్సీ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా పోడుభూముల కోసం ఇదే పెద్దపీట అని అన్నారు. అధికారులంతా భూ సర్వే లోపల అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతుల వద్ద నుండి ఎలాంటి సమస్య తలెత్తవద్దని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య, ఐటిడిఏ పీవో అంకిత్, గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకుని వచ్చారు. అంతేకాకుండా ఏ సమస్య ఉన్నప్పటికి జిల్లా అధికారులే వాటిని పరిష్కరించాలని సూచించారు. గడిచిన కొంతకాలంగా ఏజెన్సీ ప్రాంతంలోని రైతులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, ప్రభుత్వం నిశ్చయించిన దృష్ట్యా ఈ సమస్యను సమర్ధవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. అంతేకాకుండా కామారం సర్పంచ్ రేగ కళ్యాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇంకేమైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా అధికారులకు తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆర్‌డీవో రమాదేవీ, భద్రాచలం, మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌లు కూడా ఆమె వెంట ఉన్నారు. తాడ్వాయి ఎంపీడీవో ప్రసాద్, రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో కన్నుల పండువగా శ్రీవారి రథోత్సవం

*గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:*

శ్రీదేవి, భూదేవి సమేత వేటవెంకటేశ్వరస్వామి పెద్దరథోత్సవం మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలలో భాగంగా దేవాదాయశాఖ, ఆలయకమిటి ఆద్వర్యంలో వారి కళ్యాణం, తెప్పోత్సవం, శ్రీచక్రస్నానం, 12సేవలతో ముగిసిన బ్రహోత్సవాల అనంతరం అమ్మవారలు, స్వామివారు గార్లకు చేరుకున్నారు. మరుసటి రోజు గరుఢసేవ, తదుపరి రోజు శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారిని పెద్ద రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. మంగళవారం స్థానిక ఆలయంలో ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరి స్వామి వేదమంత్రోస్రరణాలతో అభిషేకం జరిపించి, పట్టువస్త్రాలు, పూలమాలలతో ఘనంగా అలంకరించారు. సాయంత్రం పూలమాలలతో వైభవంగా అలంకరించిన ప్రత్యేక రథంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామి వారలను వేధమంత్రాలు, సన్నాయి, మేళతాళాలతో అలంకరించారు. గోవిందా.. హరిగోవిందా... వెంకటరమణ గోవిందా...భక్తుల నామస్మరణాలతో ఆలయం ఆవరణంలో ఐదుమార్లు ప్రదర్శనలు కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు కనులారా దర్శించుకొని కృపకు ప్రాప్తులైనారు. ఈకార్యక్రమంలో మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అర్చకు బృందం ఉపాధ్యక్షులు రఘువెంకట రామస్వామి, టిటిడి ప్రచారక కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, పరుచూరి కుటుంబరావు, కనకలక్ష్మీ దంపతులు, పుల్లఖండం వేణు, కవిత దంపతులు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, సతీష్ ద ంపతులు, విద్యాసాగర్ దంపతులు, కనకశేఖరం దంపతులు, శ్రీనివాసగుప్తా దంపతులు, పుల్లఖండం రాంబాబు, భక్త భజన మండలి జక్కుల పాండురంగారావు, కిషోర్, రమేష్, తదితరులున్నారు.



## అనారోగ్యంతో సిపిఎం సానుభూతిపరురాలు మృతి

*గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:*

స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయం రోడ్‌కు చెందిన సిపిఎం సానుభూతిరాలు పల్లా రాములమ్మ(67) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈసందర్బంగా సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వరలింగం, మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మండలపార్టి నాయకులు, మహిళా నాయకురాలతో కలిసి సందర్శించి మృతదేహంపై పార్టికండువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా వారు, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టి నాయకులు మాట్లాడుతు పార్టి మొదటితరం నాయకులతో కలిసి వ్యవసాయ కూలీపోరాటాలతో భాగస్వాములైనారన్నారు. ఆమే మరణం కమ్యునిస్టు ఉద్యమాలకు తీరని లోటని కొనియాడారు. కుటుంబ సభ్యులు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి, ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, సిపిఎం, సిపిఐ, మహిళా సంఘం, బిఆర్ఎస్ నాయకులు కందునూరి కవిత, అలవాలసత్యవతి, రమా, గుండేటి వీరభద్రం, వీరస్వామి, తాళ్ళూరి ఐలయ్య, అశోక్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, భూక్య నాగేశ్వరావు, తాళ్ళూరి శ్రీనివాస్, వార్డుసభ్యురాలు విజయ, అరుణ్‌గౌడ్, గందసిరి వీరన్న, తదితరులున్నారు.



## రెండు అంగన్వాడీ కేంద్రాలకు భూమిపూజ

**- 28 లక్షలు మంజూరు**

**- మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో రెండు అంగన్వాడీ కేంద్రాలకు సర్పంచ్ జక్కుల రవీందర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆర్‌అండ్‌బి గ్రాంట్ నుండి ఒక్కో అంగన్వాడీకి 14 లక్షల చొప్పున రెండు అంగన్వాడీలకు 28 లక్షల రూపాయలను మంత్రి కేటిఆర్ మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్‌కు మా గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను త్వరగా పూర్తిచేసి విద్యార్థుల సౌకర్యం కొరకు వినియోగంలోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్, ఉపసర్పంచ్ కోగిలంచ బ్రహ్మం, ఎంపిటిసిలు నలువాల రేణుక జలందర్‌రెడ్డి, వార్డు సభ్యులు మల్లేశం, అంజయ్య, బాబు, స్కూల్ చైర్మన్ భీమరి స్వామి, దేవరాజు, పిట్టల తిరుపతి, శ్రీనివాస్, రాములు, కనకయ్య, మల్లేశం, శ్రీకాంత్, సంపత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## విద్యార్థులకు సాక్షం స్కాలర్‌షిప్‌లు

**కిఫ్ ఇండియా స్మైలింగ్ ఫౌండేషన్ దాతృత్వం**

**అమృతవర్షిణి ఆధార్ సెంటర్ ప్రొప్రైటర్ యుగెందర్**

*వెంకటాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

కిఫ్ ఇండియా స్మైలింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు అమృతవర్షిణి ఆధార్ సెంటర్ ప్రొప్రైటర్



మిల్కూరి యుగెందర్ తెలిపారు. 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు గత విద్యా సంవత్సరం పరీక్షా ఫలితాల్లో 60 శాతం మార్కులు పొందిన వారు ఈ స్కాలర్‌షిప్‌లకు అర్హులని ఆయన పేర్కొన్నారు. ఎల్‌ఐసి, హెచ్‌ఎఫ్‌ఎల్ విద్యాధన్ స్కాలర్‌షిప్‌లకు పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. హెచ్‌డ ఎఫ్‌ఎల్ బడ్ తే కదమ్ స్కాలర్‌షిప్‌లకు 10వ తరగతి పాస్ అయి ఉండాలని అన్నారు. అలాగే ఆదిత్య బిర్లా స్కాలర్‌షిప్‌కు 1వ తరగతి నుండి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు. కాగా కోవిడ్ 19 కారణంగా చనిపోయిన పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యుగెందర్ కోరారు.

## టిబి పేషంట్‌కు జాగృతి చేయూత

**దత్తత తీసుకున్న డా. రవిందర్**

*ములుగు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని బరిగలానిపల్లె గ్రామంలోని ఓ టిబి పేషంట్‌ను



తెలంగాన జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డా. పోరిక రవీందర్ దత్తత తీసుకున్నారు. సదరు వ్యక్తికి వారం రోజుల క్రితం టిబి నిర్ధారణ కావడంతో అతనికి 6 నెలల చికిత్స కాలానికి కావాల్సిన నిత్యావసర వస్తువులను మంగళవారం అందజేశారు. అలాగే రెండు నెలలకు సరిపడా గ్రుడ్లు, పప్పు దినుసులు, బియ్యం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గరిగె లతా నర్సింగారావు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం

**- కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు, భక్తులు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఆంజనేయస్వామికి సంగెం రాజయ్య అనే వ్యక్తి గుడి నిర్మించగా మంగళవారం ఆ హనుమాన్ గుడిని ప్రారంభించి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. హనుమాన్ గుడిని ప్రారంభించిన సందర్భంగా గ్రామానికి చెందిన ఫ్యాక్స్ డైరెక్టర్ సత్తు వెంకట్‌రెడ్డి, గుడి నిర్మాణ దాత సంగెం రాజయ్య, పత్తి యాదగిరిలు వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు అన్నదానం చేశారు.

# నూతనంగా విధుల్లోకి చేరిన విద్యుత్ అధికారులు



మహబూబాబాద్, ప్రభాతవార్త: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీరింగ్‌తో పాటు ఇతర సిబ్బంది నియామకాలు చేయగా దానిలో భాగంగానే మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా విధుల్లోకి చేరిన విద్యుత్ అధికారులతో పాటు జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలు జరిగి గణనీయమైన అభివృద్ధి సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, మండల ప్రత్యేకాధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, విద్యుత్ శాఖ జిల్లా అధికారి జె. నరేష్, డిఈలు శ్రీధరాచారి, సునీతా దేవి, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బాధితులకు డబ్బులు వెనక్కి

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

**ములుగు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**

సైబర్ నేరగాళ్ల మెసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో సైబర్ నేరాలకు గురై డబ్బులు పోగొట్టుకున్న బాధితులకు ఎస్పీ చేతుల మీదుగా డబ్బులు అందజేశారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన హుస్సేన్‌పల్లి వేణుగోపాల్ రావుకు చెందిన రూ. 20 వేలు, వెంకటాపూర్ మండలంలోని భౌసింగ్ పల్లి గ్రామానికి చెందిన అజ్మీర హేమా నాయక్ రూ. 23,232 లు సైబర్ నేరగాళ్ల మాయమాటలు విని వారికి పంపించారు. తమకు జరిగిన మోసాన్ని వెంటనే గుర్తించి ఎన్‌సిఆర్పీ పోర్టల్ రిపోర్ట్ చేయడం జరిగింది. వెంటనే స్పందించిన ములుగు జిల్లా సైబర్ సెల్ పోలీసులు సైబర్ నేరగాళ్ల బ్యాంకు అకౌంట్‌లను ఫ్రీజ్ చేయించి, ఎస్.హెచ్.ఓ సహాయంతో సంబంధిత బ్యాంకు నుండి రిఫండ్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లతో పాటు ఎవరు అడిగిన ఫోన్‌లో తమ వ్యక్తిగత సమాచారం చెప్పరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెల్ ఇన్స్‌పెక్టర్ సార్ల రాజు, సైబర్ సెల్ టీం వెంకటకృష్ణం రాజు, రహీం, దివ్య పాల్గొన్నారు.



## నేరస్తులకు శిక్ష పడే విధంగా

# విచారణ చేపట్టాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్

**మహబూబాబాద్, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు వివిధ కేసులలో సమగ్ర విచారణ జరిపి నేరస్తులకు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ సమావేశ మందిరంలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా పని చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ ఎప్పటికప్పుడు కేసుల పురోగతిని పరిశీలిస్తుండాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉండాలని, సైబర్ నేరాలపై జిల్లా ప్రజలకు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నేరప్రవృత్తి కలిగి ఉన్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు తల్లడిల్లుతున్న రైతులు

## చేతికొచ్చిన పంట నేలపాలు - అప్పుల ఊబిలో రైతన్నలు

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:** గత కొన్ని రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా వానలు ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో చేతికొచ్చిన మొక్కజొన్న పంటతో పాటు పత్తి, మిరప తోటలు పూర్తిగా వర్షపు నీటిలో మునిగి నేలమట్టమయ్యాయి. దీంతో రైతన్నలు చేతికొచ్చిన మొక్కజొన్న పంటను ఎండకు ఆరబోస్తే ఒక్కసారిగా వచ్చిన భారీ వర్షానికి తడిసి ముద్దయి చేతికి రాకుండా పోయింది. దీంతో రైతులు పంట సాగుకు తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అని ఆందోళన చెందుతున్నారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రైతు పంటలకు తీరని నష్టం వాటిల్లిందని దీంతో ప్రభుత్వం చొరవ చూపి అధికారుల ద్వారా వర్షాలకు నష్టపోయిన పంట వివరాలను నమోదు చేసి రైతులకు పంట నష్టపరిహారం అందించాలని రైతు సంఘాల నాయకులు డిమాండు చేస్తున్నారు.





## గణితశాస్త్ర విభాగ

# పరిశోధకుడు వెంకన్నకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



కేయూ గణితశాస్త్ర విభాగ పరిశోధకుడు దేశబోయిన వెంకన్నకు విశ్వవిద్యాలయ అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మహమ్మద్ ముస్తఫా డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ దేశబోయిన వెంకన్న స్టడీ ఆఫ్ వేవ్ ప్రొపగేషన్ ఇన్ డబుల్ పోరోసిటి సాలిడ్స్ అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య పి.మల్లారెడ్డి పర్యవేక్షణలో పూర్తిచేశారు. జనగామ జిల్లా కొడకండ్ల మండలం పాకాల గ్రామానికిచెందిన డాక్టర్ దేశబోయిన వెంకన్న ప్రస్తుతం కాకతీయ గవర్నమెంట్ కాలేజీలో గణితశాస్త్ర సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ దేశబోయిన వెంకన్నను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

# డిమాండ్ ఉన్న వస్తువులు విదేశీ ఎగుమతికి కృషి చేయాలి

## భారతదేశ అంబాసీడర్లు సురేష్ కే రెడ్డి, ఎం సుబ్బారాయుడు, అబ్బగాని రాము

**భూపాలపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

విదేశాలలో డిమాండ్ ఉన్న వస్తువులు తయారు చేసి ఎగుమతి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టే దిశగా అధికారులు కృషి చేయాలని, దీనికి తమ వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని భారతదేశ అంబాసిడర్లు సురేష్ కె రెడ్డి, ఎం సుబ్బారాయుడు, అబ్బగాని రాము అన్నారు. మంగళవారం ఇరాన్, బ్రెజిల్, పెరు, డెమోక్రటిక్ రిపబ్లిక్ దేశాల్లో పని చేస్తున్న భారతదేశ అంబాసిడర్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. అస్పిరేషనల్ జిల్లాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చేపడుతున్న పనుల గురించి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, సంబందిత అధికారులతో టిఎస్ జెన్‌కో అతిథి గృహ మందిరంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. విదేశాలలో బాగా డిమాండ్ ఉండే వస్తువులు మన ప్రాంతాల్లో తయారు చేసే విధంగా కృషి చేయాలని, నాణ్యమైన వస్తువులు విదేశాలకు ఎగుమతి చేసేందుకు వీలుగా అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వ్యవసాయ శాఖ కింద రైతులకు ప్రత్యామ్నాయ పంటలైన చిరుదాన్యాలు, తస్సార్ సిల్క్ సాగు దిశగా ప్రోత్సహించడాన్ని అంబాసిడర్లు అభినందించారు. చిరుధాన్యాలు ప్రోత్సహకానికి జిల్లాకు కేటాయించిన రూ. 1.36 కోట్లను సమర్థవంతంగా వినియోగిస్తూ 1000 ఎకరాల్లో చిరుదాన్యాలు ప్రణాళికలు తయారు చేసి, చిరు ధాన్యాలతో బిస్కెట్లు, స్వీట్లు తయారు చేసి స్థానిక అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలకు సరఫరా చేస్తామని కలెక్టర్ తెలిపారు. అక్కడ నుండి వచ్చిన ఫలితాల ఆదారంగా మార్కెట్‌లో విక్రయానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో మహాదేవ్‌పూర్ మండలంలో తస్సార్ సిల్క్ సాగును వన్ డిస్టిక్ వన్ ప్రాజెక్టు కింద ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సిల్క్‌తో పట్టు బట్టలు తయారు చేసే అవకాశాలు పరిశీలించాలని, విదేశాలలతో బాగా డిమాండ్ ఉందని పేర్కొన్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు విడుదల చేసిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నామని, ఇందు కోసం రూ. 10 కోట్ల నిధులతో ములుగు జిల్లాలో 117, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 117 అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన, పిల్లలకు ఆట వస్తువులను ఏర్పాటు చేసి ప్రీ స్కూల్‌కు ధీటుగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ అన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్ చిట్యాల, మైనార్టీ గురుకుల పాఠశాల భూపాలపల్లి, కేజీబీవీ పాఠశాల విద్యార్థులలో 50 మందిని ఎంపిక చేసి ఐఐటి, నీట్ శిక్షణను బైజుస్ సమన్వయంతో అందజేస్తామని కలెక్టర్ వివరించారు. మెరుగైన వైద్య సేవలను అందించటం కోసం భూపాలపల్లి జిల్లాలో నూతన మెడికల్ కాలేజి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించగా అంబాసిడర్లు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తస్సార్ సిల్క్ నేత కార్మికులతో సమావేశం అయిన అంబాసిడర్లు పట్టుదారం తయారీ యంత్రాన్ని పరిశీలించారు. భూపాలపల్లి, చెల్పూర్‌లోని పల్లె ప్రకృతి వనం, మన ఊరు-మన బడి కింద చేపట్టిన జడ్పీ ఉన్నత పాఠశాల డిజిటల్ క్లాస్ రూంలను, అంగన్‌వాడీ కేంద్రంను అంబాసిడర్లు పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో నీతి అయోగ్ రిసెర్చ్ స్కాలర్లు, డిఆర్‌డిఏ పిడి పురుషోత్తం, సీపీఓ సామ్యూల్, డిపిఓ ఆశాలత పాల్గొన్నారు.






# షార్ట్ ఫీల్మ్స్,ఫోటో గ్రఫీ పోటీల్లో పాల్గోనండి

## వరంగల్ పోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి



వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త:
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 31వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వరంగల్ పోలీసు కమిషనర్ డా.తరుణ్ జోషి ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఫోటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నామని, పాల్గోనేవారు పోలీసు విధులు వివిధ రకాల సేవలపై మూడు నిమిషాల నిడివిగల షార్ట్ఫిల్మ్ పంపించాలన్నారు. అలాగే సామాజిక మాణవీయ కోణంలో పోలీసు విధులకు సంబంధించిన పోటోలను ఈ నెల 24వరకు పూర్తి వివరాలతో జిల్లా పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో పీఆర్వోకు అందించాలన్నారు. పోటోలు అక్టోబర్ 2021నుంచి అక్టోబర్ 2022 మధ్యకాలానికి సంబంధించినవి ఉండాలన్నారు. దీనితో పాటు ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు రెండు విభాగాలుగా ఆన్లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని వరంగల్ పోలీసు కమిషనర్ తెలిపారు.

# కార్మికుల సంక్షేమానికి సంఘాలు ముఖ్యం

## జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్

మామునూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘాల బలోపేతానికి, కార్మికుల ఐక్యత అవసరమని వరంగల్ జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధక్షుడు కామల్ల అయిలన్న రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్వర్యంలో సంఘం అభివృద్ధితో ముందుకెళ్తుందని అన్నారు. బిఎన్అర్ కెఎస్ సంఘ నియామ నిబంధనలు, సంఘం కార్మిక శ్రేయస్సుకోసం రాష్ట్ర జిల్లా నాయకుల ఆదేశాలతో. ముందు కెళ్తుందని తెలిపారు. ఈ సంఘ కమిటిలతో కార్మికులకు పథకాలు, హక్కులు, కార్మిక సంక్షేమం సాధించడంలో సంఘాలు ముఖ్యం అని తెలిపారు. కార్మిక సమస్యలపై పలు విషయాలను వివరిస్తూ నిజమైన కార్మికులు సరైన లబ్ధి పోందుటకై కార్మికుల సమస్యలు పరిష్కంరిరచాలని ఈ నెల 31 తారీకు బైకు ర్యాలీతో కలెక్టర్ ఆఫీస్ వరకు వెల్లి వినతి పత్రం అంద అందజే స్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి బిఎన్అర్కేఎస్ జిల్లా కార్మికులు నాయ కులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మునుగోడు ఎన్నికల్లో పద్మశాలీలు బీజేపీ వెన్నంటే

## దేశంలో చేనేత పరిశ్రమకు బీజేపీ తోనే అబివృద్ధి సాధ్యం

## ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలి

## వరంగల్ బీజేపీ తూర్పు ఇంచార్జి కుసుమ సతీష్‌బాబు

వరంగల్ ప్రభాతవార్త :
మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార పార్టీపై బీజేపీ ధర్మ యుద్ధం చేస్తోందని మునుగోడు పద్మశాలీలు ప్రజలు బీజేపీ అధ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని వరంగల్ బీజేపీ తూర్పు ఇంచార్జి కుసుమ సతీష్ బాబు పిలుపునిచ్చారు. మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో పద్మశాలీ కమ్యూనిటీ ప్రజలతో తన దైన శైలీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందంర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రథసారధీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర మునుగోడులో గెలుపుకు ప్రభావం చూపిస్తుందని అన్నారు. అధికార పార్టీ రాష్ట్రంలో జరిగే ప్రతీ ఉప ఎన్నికల్లో అసాధ్యమైన హామీలతో ప్రజలను మోసం చేస్తోందని బండి సంజయ్ యాత్రతో తెలంగాణ ప్రజలకు బహిర్గతం అయ్యిందని అన్నారు. ఇదే ఉత్సహంతో అభిమానంతో బీజేపీ అధికారంలోకి వచ్చేవరకు రాష్ట్ర పద్మశాలీలు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో భాగంగా మునుగోడు నియోజక వర్గంలోని పద్మశాలీ కుల బాంధవ్యులు తప్పకుండ బీజేపీ ని గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశానని అధికార పార్టీ పై ఉన్న వ్యతిరేకత బీజేపీ పై అబ్బిమానం అధిక మెజారిటీతో మునుగోడులో విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# పిఎం సమ్మాన్ సమ్మేళన్ కార్యక్రమం

## డా.ఎన్ రాజన్న

మామునూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:
మామునూర్ కృషి వాజ్ఞాన ఏద్రంలో డా.ఎన్ రాజన్న ఫ్రోగ్రాం కో ఆర్డినేటర్ హెడ్ ఆద్వర్యంలో పిఎం సమ్మాన్ సమ్మేలన్ కార్యక్రమం వెబ్ క్యాస్టింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగా జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ చిల్పూర్ మండలాల పరిదిలోని ప్రాధమిక పాల ఉత్పత్తి దారులకు పాడి పవువుల యజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు పశువుల ప్రాముఖ్యత పాడి పరిశ్రమల్లోని ధానా ఖర్చును తగ్గించుకునే విధానాలను పశు గ్రాసాల సాగును వివరించారు. మేలు జాతి పశువులు ఎంపిక చేసుకునే పద్ధతులను వ్యాదులు రాకుండా నివారణ చర్యలు తెలియ జేశారు. ఈ అవగాహన కార్యక్రమం సంధర్బంగా వచ్చిన ప్రాధమిక పాల ఉత్పత్తి దారులకు పాడి పవువుల ఖనిజ లవణాల మిశ్రమాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. ఫ్రోగ్రాం కో ఆర్డినేటర్ హెడ్ డా.బి.ఎన్ రెడ్డి, పశు విజ్ఞాన శాస్త్రవేత్త దా.ఆర్ అరుణన జ్యోతి, గ్రుహ విజ్ఞాణ శాస్త్రవేత్త విజయ డైరీ మెనేజర్ లింగారెడ్డి 43మంది పాడి రైతులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో రైతన్నల కన్నీటి కష్టాలు

## -ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో తడిసి ముద్దయిన పత్తి బస్తాలు

వరంగల్, ప్రభాతవార్త
ఇటీవల అకాల వర్షాలతో దిగుబడులు తగ్గాయని ఆవేదనలో ఉన్న రైతన్నలకు మరో చేదు అనుభవం ఎదురయింది. మంగళవారం గ్రేటర్ వరంగల్ మహానగరం పరిధిలోని వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో రైతులు పండించినటువంటి పత్తి, మిర్చి వాణిజ్య పంటలకు కాస్త గిట్టుబాటు ధర ఉన్నదని రైతులు భావించిన తరుణంలో అకాల వర్షం కారణంగా మార్కెట్‌లోకి తీసుకువచ్చిన పత్తి, మిర్చి బస్తాలు తడిసి ముద్దవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తడిసిన పత్తి కారణంగా ఇదే అదునుగా భావించిన కొందరు వ్యాపారస్తులు ధరలు తగ్గించడం తరుగు తీయడం వల్ల రైతులకు మరింత నష్టంతోపాటు తీవ్ర ఆవేదన మిగిలింది. మరికొందరు రైతన్నలు తడిసిన పత్తికి గిట్టుబాటు ధర లేకపోవడంతో అమ్ముకోలేక, చేసేదేమి లేక వారు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అకాల వర్షానికి తడిసిన పంటలకు మద్దతు ధర కల్పించి మమ్ములను ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి, వ్యవసాయ మార్కెట్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.






# మృతుల కుటుంబాలను ఓదార్చిన కార్పోరేటర్

మామునూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ మామునూర్ గ్రామంలో అనారోగ్యంతో బరిగెల మాణిక్యమ్మ వయసు55, ఊరుకొండ ఎల్లమ్మ వయసు80 లు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ డివిజన్ నాయకులతో కలిసి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించి మృతుల కుటుంబాలను ఓదార్చి వారికి ఆర్థిక సహాయాన్ని అందించి మనో ధైర్యాన్ని ఇచ్చారు. డివిజన్ అధ్యక్షుడు అక్కపెల్లి స్పందన్ గౌడ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ నోముల హనుమాన్ రెడ్డి, గ్రామ పిఎసిఎస్‌సి డైరెక్టర్ నోముల షణ్ముకరెడ్డి, ఎండి.జమీరుద్దీన్, నజరుద్దీన్, నోముల రాజ ముత్తారెడ్డి, జయశంకర్, ఈద ప్రబాకర్, జగపతి, యాదగిరి, శ్రీను, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఇంటి పన్ను భారం

## గ్రామాల్లో పెన్షన్ గుర్తింపు కార్డులకు ఇంటి పన్ను బకాయిల లింక్

నడికూడ,ప్రభాతవార్త:
తెలంగాణ ప్రభుత్వం వృద్ధులకు వికలాంగులకు వితంతు మహిళలకు ఇస్తున్న ఆసరా పించన్‌దారులకు ఇంటి పన్నులు భారమౌతున్నాయి.గ్రామాల్లో పెన్షన్ గుర్తింపు కార్డుల పంపిణీతో పాటు ఇంటి పన్ను బకాయిలు కూడా వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణ ప్రభుత్వం కొత్త ఆసరా పించన్‌దారులతో పాటు పాత వారికి కూడా కొత్తగా గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుంది.అయితే గ్రామాల్లో గుర్తింపు కార్డులు ఇచ్చేటపుడు వారి ఇంటి పన్ను బకాయిలు వసూలు చేసిన తర్వాతే గుర్తింపు కార్డులు ఇవ్వడం పలు విమర్శలకు దారితీస్తుంది.తెలంగాణ ప్రభుత్వంలో వృద్ధులు ఇంట్లో ఎవరి మీద ఆదారపడకుండా ఎవరికి ఎదురుచూడకుండా నెల ఖర్చులకు సీఎం కేసీఆర్ ఆసరా పెన్షన్ ద్వారా నెల సరిపడా ఖర్చులకు ఇస్తున్నాడని నాయకులు ప్రజాప్రతినిదులు ప్రచారం చేస్తున్నారు.కాని వృద్ధుల మీదే ఆదారపడి పన్ను బకాయిలు వసూలు చేయడం వింతగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.దీంతో పెన్షన్‌దారులు కూడా వాపోతున్నారు.నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో పెన్షన్ గుర్తింపు కార్డులతో పాటు వృద్ధుల వద్ద పన్నుల బాకాయిలు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.ఉన్నతాదికారులు గమనించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# తోటమైదానంలో గార్బేజ్ లిఫ్టింగ్

పోచమ్మమైదాన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త
గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజుకుమారస్వామి ఆదేశాల మేరకు తోట మైదానంలో పారిశుధ్య కార్మికులతో పిచ్చి మొక్కలను తీసివేయడంతో పాటు చెత్తా చెదారం గార్బేజ్ లిఫ్టింగ్ చేసి మైదానాన్ని శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ జవాన్ గోల్కొండ కుమారస్వామి, కొమ్ము దాసు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తప్పవు

*రఘునాథపల్లి,అక్టోబరు 18, ప్రభాతవార్త:*

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని



జనగామ రూరల్ సీఐ సంతోష్ అన్నారు. మంగళవారం రూరల్ సర్కిల్ కార్యాలయంలో పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన ఎలాంటి గొడవల్లో తలదూర్చిన వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందరు సత్ప్రవర్తనతో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ వీరేందర్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎన్నారై ఆర్థికసాయం

*జఫర్‌గడ్, అక్టోబరు 18, ప్రభాతవార్త:*

మండలంలోని తమ్మడపల్లి(ఐ)కి చెందిన ములుకుంట్ల నర్సయ్య అనారోగ్యంతో మరణించగా ఎన్నారై తోటరవీందర్ ఆర్థికసాయాన్ని అందచేశారు. ఈసందర్భంగా తమ్మడపల్లి(ఐ) గ్రామానికిచెందిన గాదెపాక అనిల్‌కుమార్ ద్వారా విషయం తెలుసుకున్న ఎన్నారై తోట రవీందర్ యశోద(ప్రవాస భారతీయులు) వెంటనే స్పందించి నేరుగా నర్సయ్య మను మరాలు సరిత ఖాతాలో పదివేల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. తమ్మడపల్లిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న తోటరవీందర్ యశోదరలకు కృతజ్ఞతలు తెలిపారు. కన్న ఊరును మరువకుండా సేవ చేస్తున్నందుకు గ్రామస్తులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## నేటి మహాసభను విజయవంతం చేయాలి

*పాలకుర్తి, అక్టోబరు 18, ప్రభాతవార్త:*

నేడుజరిగే తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర మూడవ మహాసభను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మికసంఘం నాయకులు వెంకటమల్లయ్య, నాగన్నలు పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు రాష్ట్ర బడ్జెట్‌లో 5వేల కోట్ల రూపాయలు కేటాయించి 560జీవో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ప్రతీ కల్లుగీత సొసైటీకి ఐదు ఎకరాల భూమిని కేటాయించి అందులో తాటి,ఈత, ఖర్జూరలతోపాటు గిరకతాటి మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను ప్రభుత్వమే తీసుకుని ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహించాలన్నారు. ప్రతీ గీతకార్మికునికి పదిలక్షల చొప్పున గీతబంధు ఇవ్వాలని, ప్రభుత్వమే కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. సభ్యత్వం కలిగి ఉన్న కార్మికులకు ఉచితంగా బైక్‌లు, వడ్డీలేని రుణాలు ఇవ్వాలని తెలిపారు. మెడికల్ బోర్డు నిబంధనలు తొలగించి ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుంచి పడి వికలాంగులకు అయినచో ఐదులక్షలు, చనిపోయిన వారికి పదిలక్షలు తక్షణమే ఇవ్వాలని వేణుగౌడ్ డిమాండ్‌చేశారు.

## సామాన్య ప్రజలకు తపాలశాఖ అందిస్తున్న నూతన పథకం

*దేవరుప్పుల, అక్టోబరు 18, ప్రభాతవార్త:*

దేవరుప్పుల మండలకేంద్రంలోని ఉపతపాల కార్లాయంలో గ్రామీణ తపాల ఉద్యోగులకు ప్రమాద బీమా అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హన్మకొండ డివిజన్ తపాల కార్యాలయ సూపరింటెండెంట్ బి.నంద పాల్గొని మాట్లాడుతూ తపాల శాఖ నూతన పథకం అమలుకై శ్రీకారం చుట్టిందని, తక్కువ ప్రీమియంలో ఎక్కువ ప్రయోజనం పొందేవిధంగా ఒక సంవత్సరానికి కేవలం 399రూపాయలు చెల్లిస్తేఆ సంవత్సరంలో ప్రమాదవశాత్తు పాలసీ తీసుకున్న వ్యక్తి మరనిస్తే ఆ కుటుంబం పదిలక్షలు పొందవచ్చునని, 18 నుంచి 65మధ్య సంవత్సరాలు కలిగిన వారికి ఈ బీమా వర్తిస్తుందని, ఆధార్‌కార్డు ఉన్న ప్రతీ ఒక ౖరూ ఈ బీమాకు అర్హులని, ఈ బీమా తీసుకున్న వారు అనారోగ్యం బారినపడితే ఆరోగ్యబీమా ఆస్పత్రి ఖర్చులను చెల్లిస్తుందని, బీమా పొందిన వ్యక్తి మరణిస్తే వ్యక్తిగత బీమా ఆ కుటుంబానికి 25వేల రూపాయలు, అంత్యక్రియలకు ఐదువేలు అందిస్తుందని, ప్రజలు ఈ బీమా పాలసీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలోజనగామ ఈస్ట్ సబ్‌డివిజన్ పోస్టల్ ఇన ్స్పెక్టర్ పి.అశోక్‌కుమార్, ఎస్పీఎంప రవికుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఎంపీ బండప్రకాష్ జన్మదినం సందర్భంగా పూజలు

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:*

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిది, ముదిరాజ్ జాతిరత్నం, ముదిరాజ్‌ముద్దుబిడ్డ, ముదిరాజ్ జాతి సమగ్రాభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేసే నిత్య కృషీవలుడు, నిగర్వి, నిరాడంబరుడు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు డాక్టర్ బండప్రకాష్ ముదిరాజ్ జన్మదినం పురస్కరించుకుని స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామ ముదిరాజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గోరెంతల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ఎంపీ బండప్రకాష్ ముదిరాజ్ నిండు నూరేళ్ళ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో తులతూగుతూ ఉండాలని గిరిజన పూజారి రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌వీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవినాయక్, బీజెవైఎం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలనుపాక శరత్‌కుమార్, స్టేషన్‌ఘన్‌పూర్ గిరిజన మండల నాయకులు భూక్యసురేష్‌నాయక్, ముదిరాజ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు చికు ౖదు అజయ్‌కుమార్, మండల యూత్‌నాయకులు తోట రమేష్ పాల్గొన్నారు.



## కల్లుగీత కార్మిక మహాసభను విజయవంతం చేయాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:*

యాదగిరిగుట్టలో నేడుజరిగే తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర మూడవ మహాసభను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మికసంఘం జిల్లా కారయదర్శి వంగ వేణుగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు రాష్ట్ర బడ్జెట్‌లో 5వేల కోట్ల రూపాయలు కేటాయించి 560జీవో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ప్రతీ కల్లుగీత సొసైటీకి ఐదు ఎకరాల భూమిని కేటాయించి అందులో తాటి,ఈత, ఖర్జూరలతోపాటు గిరకతాటి మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను ప్రభుత్వమే తీసుకుని ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహించాలన్నారు. ప్రతీ గీతకార్మికునికి పదిలక్షల చొప్పున గీతబంధు ఇవ్వాలని, ప్రభుత్వమే కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. సభ్యత్వం కలిగి ఉన్న కార్మికులకు ఉచితంగా బైక్‌లు, వడ్డీలేని రుణాలు ఇవ్వాలని తెలిపారు. మెడికల్ బోర్డు నిబంధనలు తొలగించి ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుంచి పడి వికలాంగులకు అయినచో ఐదులక్షలు, చనిపోయిన వారికి పదిలక్షలు తక్షణమే ఇవ్వాలని వేణుగౌడ్ డిమాండ్‌చేశారు



## ప్రజల వద్దకు ఆర్‌టీసీ సేవలు

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:*

డివిజన్‌కేంద్రంలోని ఆర్‌టీసీ బస్టాండ్‌లో మంగళవారం ప్రజలవద్దకు ఆర్‌టీసీ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్–1 డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్‌టీసీలో ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులను వివరిస్తూ ప్రజలు ఆర్‌టీసీని గౌరవించాలని తెలిపారు. ప్రజారవాణా సంస్థ అయినటువంటి ఆర్‌టీసీలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అందులో పీహెచ్‌సీ అలాగే తిరుపతి ప్రయాణానికి ఉచిత దర్శన టికెట్లు ఇస్తున్నామన్నారు. కళాశాల విద్యార్థులకు రాయితీతో కూడిన బస్సుపాసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆర్‌టీసీ సంస్థను కాపాడుకుంటే భవిష్యత్‌లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రయాణీకుల సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ ఎస్టీఐ భవాని, సీఆర్‌సీ ఎం.యాదగిరి, కంట్రోలర్ రఘువీర్, గ్రామస్తులు, ప్రయాణీకులు పాల్గొన్నారు.



## మునుగోడులో తెరాస నేతల ఇంటింటి ప్రచారం

*రఘునాథపల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆధ్వర్యంలో గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో మండల తెరసా నాయకులు పాల్గొన్నారు. మునుగోడులో తెరాస అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తాటికొండ వెంకటేశ్‌యాదవ్, నామాపురం గ్రామ టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు బట్టు వెంకటేశ్ పటేల్, కంచనపల్లి సొసైటీ ఛైర్మన్ చీమలపాటి రవీందర్‌జీ, వైస్‌ఛైర్మన్ మూడు ధర్మానాయక్, డైరెక్టర్లు ఇల్లందుల రవి, సల్ల దామోదర్‌రెడ్డి, రఘునాథపల్లి గ్రామ ఐదవ వార్డుసభ్యులు శాతరాసి నరేష్, కుర్చపల్లి, కోమల క్లస్టర్ ఇన్‌చార్జి బండికుమార్, ఎస్టీసెల్ మండల ఇన్‌చార్జి నునావత్ అంజయ్యనాయక్, ముసిపట్ల కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.



# బాలల హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## -బాలల పరిరక్షణ అధికారులు

## రాజకొంరయ్య, షేక్ మోహినోద్దిన్

*మహదేవపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలంలోని మెట్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన 16మంది సభ్యులతో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. బాలల సంరక్షణే ధ్యేయంగా ఈకమిటీలు పని చేస్తాయని, ఈకమిటీ ఛైర్మన్‌లుగా స్థానిక సర్పంచ్ ముల్కల శోభ, కార్యదర్శిగా పంచాయతీ కార్యదర్శి గాయత్రి, కన్వీనర్‌గా స్థానిక అంగన్‌వాడీ టీచర్లు దీపిక వ్యవహరించినట్లు షేక్ మోహినోద్దిన్‌తో కలిసి రాజకొమురయ్య తెలిపారు. ఎవరైనా బాలల హక్కులకు భంగం కలిగించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, పిల్లలకు ఏమైనా సమస్యలు ఎదురైతే 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. డిసిపియు సోషల్ వర్కర్ ఎం.శైలజ, పాఠశాల ఉపాధ్యాయురాలు లలిత, గ్రామ పోలీస్ అధికారి సంపత్, ఆశ వర్కర్ తిరుపతమ్మ, విఆర్‌ఏ మహేశ్వరి, రమాదేవి, రజిత, శేఖర్ పాల్గొన్నారు.






## పోలారంలో యాసంగి పంటలపై అవగాహన

*మహాముత్తారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం సర్పంచ్ వేల్పుల సరిత-తిరుపతి ఆధ్వర్యంలో యాసంగి పంట సాగుపై వ్యవసాయ విస్తరణ అధికారి శివ కృష్ణ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో రైతుబంధు గ్రామ అధ్యక్షులు శంకర్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధిష్టానం

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య

*రేగొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



రాబోయే ఎన్నికల్లో తప్పకుండా కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య అన్నారు. మంగళవారం నిజాంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా శ్రీరాము రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా సందేల మధూకర్, కోశాధికారిగా నాంద్రే అశోక్, రైతు విభాగం నాయకుడిగా ఎంబడి శంకర్, కుంచాల రాంబాబు, యూత్ నాయకుడు అక్కల సంతోష్ తదితరులతో గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు వెల్లడించారు. మండల నాయకులు ముకల భిక్షపతి, తిరుపతి, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ జీతాలతో ఇబ్బందుల పాలవుతున్నం

### - హెల్త్ అసిస్టెంట్ వి. రమేష్

*ఎల్కతుర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వకుళ భరణం రమేశ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు వేల మంది అక్కడక్కడి ఆరోగ్య కేంద్రాల్లో రోస్టర్ డీస్ విధానంలో ఉద్యోగాలు రాగా సుమారుగా 20 ఏండ్ల నుంచి ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా విధులను నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్య కేంద్రంలో వివిధ శాఖల ఉద్యోగాలు ఫిలప్ చేయక పనిభారం ఎక్కువైందని పనికి తగ్గ జీతాలు లేవన్నారు. తెలంగాణలో కాంట్రాక్ట్ కార్మికులుగానే ఉన్నామని ఈసందర్భంగా వకుళ భరణం రమేష్ తన వ్యక్తిగతంగా ఆవేదన వ్యక్తం చేసి ఈ సందర్భంగా మీడియాకు తన భాదను వివరించారు. వెంటనే ప్రభుత్వం కాంట్రాక్టుగా ఉన్న మమ్ములను పర్మినెంట్ చేసి ఆదుకోవాలని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

## కీర్తి కిరిటి అవార్డు గ్రహీతకు సన్మానం

*ఖిలావరంగల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



కన్న తల్లి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉర్సు కరీమాబాద్ లల్లి కన్వెన్షన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కీర్తి కిరిటీ అవార్డు గ్రహీత బత్తుల సత్యమును ఏపీ ప్రభుత్వం దృశ్యకళల అకాడమీ ఛైర్మన్ సాయి శైలజ భరత్‌ల చేతుల మీదుగా సన్మానించారు. నగరంలోని కన్నతల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొండమీద రాజన్ బాబు ఆధ్వర్యంలో 85 మంది వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి కీర్తి కిరిటి అవార్డును ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిథిగా ఏపీప్రభుత్వ దృశ్యకళల అకాడమీ ఛైర్మన్ సాయి శైలజ భరత్, శ్రీనాథ కవి సార్వభైమని 13వ తరం వారసులు శ్రీనివాస శర్మ, భక్త రామదాసు 13వ తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు కన్నతల్లి ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. రాజన్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశ్రారు. పలువురు అవార్డు గ్రహీతలను ఏపీ అకాడమీ ఛైర్మన్ వరంగల్ నగర ప్రముఖ జ్యోతీష్య నిపుణులు సునీల్ శర్మ శ్రీనాథ కవి సార్వభౌమ భక్త రామ దాసు 13వ తరం వారసులు హాజరై ఈ అవార్డులను అందజేశారు. ముఖ్య అతిథులు కొండమీది రాజన్ బాబు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు.

## వలస ఆదివాసీ గిరిజన గ్రామాల్లో పర్యటించిన ఢిల్లీ బృందం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్18ః*



మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామాలు విప్పల గుంపు, రేగుల గండి గ్రామాల్లో మంగళవారం ఐసీఎంఆర్, ఎన్ఐఎంఆర్ ఢిల్లీ బృందం పర్యటించింది. ఆయా గ్రామాల్లో మలేరియా నిర్మూలనలో భాగంగా తీసుకుంటున్న చర్యలను బృందం అధికారులు పరిశీలించారు. దోమల మందు పిచుకారి ఎలా జరుగుతుందని, ఆర్‌డిటీ, ఏసీటీ కిట్ ఎలా పని చేస్తుందని ప్రత్యేకంగా ఆర్‌డిటీ టెస్టు చేస్తూ రక్త నమూనా సేకరించారు. రీసర్చ్ అసిస్టెంట్ సోంటి టెక్నిషియన్స్ పాన్‌దేవ్, మిథున్, గణేష్, ఏఎంఓ గొంది వెంకటేశ్వర్లు, సీహెచ్ఓ వెంకటేశ్వరరావు, లింగ్యానాయక్, పుష్పరాణి, జానకీ, రాంప్రసాద్, సుజాత, లక్ష్మీ, కౌసల్య, సుమా, విజయ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్18ః*

వీవోఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పలుపులో భాగంగా మంగళవారం మణుగూరు మండల వీవోఏలు ఏపీఎంకు వినతి పత్రం అందజేశారు. వీవోఏలు పాల్గొన్నారు.



# కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితీ ఆధ్వర్యంలో సీఐకు వినతి పత్రం

*వరంగల్, ప్రభాతవార్త*

కాశిబుగ్గ దసరా ఉత్సవాలు చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలోమొన్న జరిగిన దసరా ఉత్సవాల సందర్భంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శాశ్వతంగా కాశిబుగ్గలో దసరా ఉత్సవాలు నిర్వహించుకోవడానికి చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తున్నామని తెలపడం జరిగింది. గత 5 రోజుల నుంచి దసరా ఉత్సవాల కేటాయించిన స్థలంలో చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో సుమారు 150 గుడిసెలు వెలిసినాయి. ఇందుకుగాను మంగళవారం కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితీ ఆధ్వర్యంలో ఇంతేజార్‌గంజ్ సీఐ డి. మల్లేష్ యాదవ్‌కు ఉత్సవాలకు కేటాయించిన స్థలంలో గుడిసెలు వేసినందుకు గుడిసెల వాసులకు ఖాళీ చేయించాల్సిందిగా వినతిపత్రంలో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాశిబుగ్గ దసరా ఉత్సవాల నిర్వాహకులు దూపం సంపత్, సముద్రాల పరమేశ్వర్, భయ్య స్వామి, గుండేటి నరేంద్ర కుమార్ ఓని భాస్కర్, గుల్లపల్లి, రాజ్‌కుమార్, గోరంట్ల మనోహర్, చిలువేరు శ్రీనివాస్, గుత్తికొండ నవీన్, ఓం ప్రకాష్, కొలరియా, రాచర్ల శ్రీనివాస్, గోరంట్ల రాజు, వేముల నాగరాజు, రామ యాదగిరి ఎరుకల రఘునారెడ్డి, పద్మ గంగాధర్, గణిపాక సుధాకర్, గుల్లపల్లి శివ, ఎంఎస్ సురేష్ బాకం హరిశంకర్, దేవర ప్రసాద్, తోట బలరాజు, క్యాతం రవీందర్ క్యాతం రంజిత్, బాలమోహన్, చిలువేరు పవన్, బొచ్చు మహేష్, కోట సతీష్ కోమాకుల నాగరాజు, గుర్రం సత్యనారాయణ, దిలీప్ చిలువేరు రాజు, కిషన్ ఉత్సవ సమితి నిర్వాహకులు పాల్గొన్నారు.



## మత్స్యకార సంఘాలకు చేపపిల్లలు పంపిణీ

*అశ్వాపురం,అక్టోబర్18,ప్రభాతవార్త.*



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమీకృత మత్స్య అభివృద్ధి పథకంలో భాగంగా మంగళవారం మండలంలోని మత్స్యకార సంఘాలకు,గ్రామ పంచాయితీలలోని చెరువులలో పెంపకానికి నూరుశాతం రాయితీపై చేప పిల్లలను ఎంపీపీ ముత్తినేని సుజాత చేతులమీదుగా పంపిణీచేశారు. రవ్వ, బొచ్చ, బంగారుతీగ రకాల 1,26,250చేప పిల్లలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్, అమెర్దా సర్పంచ్ బండ్ల సీతమ్మ, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, ఎస్‌కే నయీమ్, యువజన నాయకులు పిట్టా శ్రీనివాసరావు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ప్రమాదాల నివారణకు రక్షణ సూత్రాలు పాటించాలి

*భూపాలపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

సింగరేణి భూగర్భ గనులలో ప్రమాదాల నివారణకు రక్షణ సూత్రాలు పాటించాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. 53వ రక్షణ వార్సికోత్సవాలను పురస్కరించుకొని స్ధానిక కేటికే 5వ గనిలో గ్రూప్ ఆఫ్ ఏజంట్ ఎన్‌విరావు అద్యక్షతన రక్షణ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్షణ అంటే ప్రమాదంను నివారించటంతో పాటు పరిపూర్ణమైన





ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ సుఖ సంతోషాలతో జీవించడమే అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రక్షణ సూత్రాలను పాటించలని సూచించారు. గనులలో రక్షణపై అవగాహన పెంచటం కోసం అనేక చర్యలు చేపడుతున్నప్పటికి ప్రతి ఏటా రక్షణ వారోత్సవాలను నిర్వహించటం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈనెల 17 నుండి 28 వరకు భూపాలపల్లి ఏరియాలో వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎస్‌ఎంపి నియమ నిభందనలను పాటిస్తూ ప్రమా దాలను నివారిం చాలని సూచించారు. అనంతరం గనిలోని వివిధ విభాగాల్లో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం సభ్యులు కేవిరావు, శ్రీధర్, మురళీక్రిష్ణ, జివిల్ ప్రసాద్, సిహెచ్ శ్రీనివాసులు, తోట సత్యనారాయణ, అమర్‌నాధ్, కేటికే 5వ గని మేనేజర్ జాకీర్ హుస్సేన్, సేఫ్టీ ఆఫీసర్ చంద్రశేఖర్‌రావు, యూనియన్ నాయకులు కొక్కుల తిరుపతి, మోటపలుకుల రమేష్, గాజె సాంబయ్య, దోర్నాల తిరుపతి పాల్గోన్నారు.

## సదానందచారికి అర్చక రత్న అవార్డు

*భూపాలపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



అర్చక వృత్తిలో అత్యుత్తమ సేవలను అందిస్తున్న వోలువోజు సదానందచారికి బహుజన సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్ శ్రీ లలిత త్రిపుర సుందరదేవి అమ్మవారి ఆలయంలో అర్చకులుగా పనిచేస్తున్న సదానందచారి ఈ అరుదైన అవార్డును బిఎస్‌ఎ సంస్థ ప్రకటించింది. గ్రామీణ ప్రాంతంలో నిరంతరం పురోహిత వృత్తిలో ఉండి అర్చక సేవలను గత 30 ఏళ్లుగా చేస్తున్న సదానందచారిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయగా ఇటివల ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అద్యక్షుడు రాధాక్రిష్ణ, తెలంగాణ రాష్ట్ర అద్యక్షుడు ఎంఎం గౌతం, కో ఆర్డినేటర్ అనుముల విష్ణు, కమిటీ మెంబర్ బత్తుల వెంకటేశ్వర్లు అవార్డు పత్రంను అందజేశారు. నవంబర్ 13న దేశ రాజదానిలో జరిగే ఆలిండియా రైటర్స్ మూడవ నేషనల్ కాన్ఫరెన్స్‌లో సదానందచారికి నిర్వాహకులు అవార్డును అందజేయనున్నారు. అవార్డు గ్రహితను శాలువాతో సన్మానించి మెమొంటో అందజేయనున్నట్లు తెలిపారు.

# ఘనంగా కొమురం భీం 82వ వర్ధంతి

*భూపాలపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం, తుడుందెబ్బ ఆద్వర్యంలో మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొమురం భీం 82వ వర్ధంతి వేడుకలు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఆదివాసులు డప్పుచప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద కొమురం భీం చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి సిద్దూ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకటరాణి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆదివాసుల కోసం ఎక్కడ లేని విధంగా ఆదివాసీ భవన్ నిర్మించి, ఆదివాసులకు 10 శాతం



రిజర్వేషన్ కల్పిస్తూ వారి అభివృద్ధి కోసం పనిచేస్తుందని అన్నారు. అనంతరం ఆదివాసీ నాయకులు, కౌన్సిలర్ బద్ది సమ్మయ్య, భీముని శరత్, ఎంపిటీసీ బొడ్డు సమ్మయ్య మాట్లాడుతూ ఆదివాసీల అమరుల త్యాగ ఫలితంగా ఎన్నో చట్టాలు రాజ్యాంగంలో కల్పించబడినప్పటికి అవి అమలుకు నోచుకోనందున ఇప్పటికి ఆదివాసులు అభివృద్దికి ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ఆదివాసులకు పోడు భూమి హక్కు పత్రాలను అందజేయాలని, జిల్లా కేంద్రంలో లక్ష్మిదేవర గుడి, కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు రాంనేని సురేందర్, బచ్చల ఎర్రయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గొరిగే కిరణ్, ఆదివాసీ నాయకపోడ్ సంఘం రాష్ట్ర నాయకులు బిస్కుల లక్ష్మయ్య, జిల్లా గౌరవ అద్యక్షుడు ముంజం సారయ్య, నాయకులు కాలినేని సాంబయ్య, పెద్ది పోషయ్య, త్రిజేసి వెంకటరాజం, మేకల తిరుపతి, భీముని సారయ్య, మేకల లచ్చపతి, ఇరుమాల్ల సమ్మయ్య, భీముని రమేష్, ఖమ్మం శ్రీను, గంట శేఖర్ తదితరులు పాల్గోన్నారు.

## లారీ ఓనర్స్ కార్యాలయం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు

*భూపాలపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి పోలీసుల ఆదేశాల మేరకు కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద మంగళవారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ సిహెచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ లారీ అసోసియేషన్ వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరోదించటం కోసం, దొంగ తనాలను అరికట్టడం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించటం జరిగిందని అన్నారు. లారీ నడుపు వారందరూ తప్పనిసరిగా లైసెన్స్‌లను పొందాలని, లారీలకు ఇన్సురెన్స్, ఫిట్‌నెస్ పేపర్‌లను కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు రామక్రిష ్ణ, స్వప్నకుమారి, అసోసియేషన్ కమిటీ మెంబర్‌లు మేనం రాజేందర్, మాడ ప్రతాప్‌రెడ్డి, తుమ్మేటిరాంరెడ్డి, కొమ్మెర అశోక్, ఇంచర్ల రాజు, గంపల రామన్న, రొడ్డ రవీందర్, ముత్తిరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్

*కోల్‌బెల్ట్, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

ఆటోలో బ్యాగు మరచిన ప్రయాణికుడికి తిరిగి అట్టి బ్యాగును అందజేసిన ఆటో డ్రైవర్‌ను భూపాలపల్లి సీఐ సిహెచ్ రాజిరెడ్డి అభినందించారు. పాసిగడ్డ తండాకు చెందిన ఆటో డ్రైవర్ లావుడ్యా సారయ్య గాంధీనగర్ నుండి భూపాలపల్లికి తన ఆటోలో వస్తుండగా ఒరిస్సాకు చెందిన బేలాన్‌సింగ్ తన బ్యాగును ఆటోలో మరచిపోయాడు. అందులో రూ. 15 వేల విలువైన వెండి పట్టగొలుసులు, బ్యాంకు పాస్‌బుక్, , కొంత నగదు ఉండగా భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడు. నిజాయితితో ప్రయాణికుడి బ్యాగును అప్పగించిన ఆటో డ్రైవర్‌ను సీఐ రాజిరెడ్డి అభినందించారు.



## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోటీలు

*భూపాలపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ ప్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి తెలిపారు. పోలీస్ ఇమోజ్‌ను పెంచే విధంగా, త్యాగాలు, పోలీస్ విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా మూడు నిమిషాల షార్ట్ పిల్మ్, ఫోటోలను రాష్ట్ర స్ధాయి పోటీల కోసం ఈనెల 24వ తేదీ వరకు జిల్లా పోలీస్ కార్యాలయంకు పంపాలని వెల్లడించారు. వివరాలకు 9440904167, 9396498805 నెంబర్‌లలో సంప్రదించాలని ఎస్పీ వివరించారు.

## పోడు దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**-జిల్లాలో 7711 ధరఖాస్తులు**

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి**

*ఖానాపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

రైతులకు పోడు భూములు హక్కు పత్రాలు ఇవ్వడానికి సర్వేను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ గోపి సూచించారు. మండలంలోని కీర్య తండా దస్రు తండాల్లో ఆర్ఓఎఫ్ ఆర్ సర్వేను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేను చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 7711 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటివరకు 450కి పైగా దరఖాస్తులను పరిశీలించినట్లు తెలిపారు. సర్వేలో తప్పులు దొర్లకుండా పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. వచ్చిన ప్రతీ దరఖాస్తుని సర్వే చేయడం జరగుతుందన్నారు. గిరిజనేతురులకి కూడా రికార్డ్సు పరిశీలించి హక్కు పత్రాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ హరిసింగ్, డీఆర్‌డీఓ పిడి సంపత్ రావు, ఇంచార్జ్ ఆడియో మహేందర్ జి, ఎంపీపీ ప్రకాష్ రావు, తహశీల్దార్ సుభాషిని, ఎంపీడీఓ సుమనవని తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాభివృద్ధికి పాలకమండలి సహకారంతో కృషి

**- మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి**

**- గ్రీన్‌ల్యాండ్లను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి**

**- పాలకమండలి సభ్యులు**

*మహబూబాబాద్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని విలీనమైన గ్రామలతో పాటు అన్ని ప్రాంతాలలో పాలకమండలి, అధికారుల సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన పాలకమండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అధికార, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయిస్తామని గతంలో చేసిన పట్టణ ప్రగతి పనులలో నిధుల కొరత కొంత ఉందని ప్రధానమైన పనులపై దృష్టి సారించామన్నారు. అయితే ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, సిపిఎం ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్యలు, వార్డు కౌన్సిలర్లు భూక్యా శ్రీనివాస్‌తో పాటు బానోత్ హరిసింగ్ నాయక్‌లు మాట్లాడుతూ విలీన గ్రామాలలో ఇంటి నెంబర్లతో పాటు అభివృద్ధికి నిధులు కేటాయించాలని, అదేవిధంగా పట్టణ శివారు ప్రాంతాలలో గత కొన్ని సంవత్సరాల నుండి నివాసాలు ఏర్పాటుచేసుకున్న పేదల గుడిసెలకు ఇంటి నెంబరు కేటాయించాలని కోరారు. అదేవిధంగా ఓసి క్లబ్, గాంధీ పార్కులో కూరగాయల మార్కెట్, ఇందిరాగాంధీ సెంటర్ ప్రాంతాలలో వేసిన డబ్బాలకు మున్సిపాలిటీ బిల్లులు వసూలుచేయాలని, పట్టణంలో ఉన్న గ్రీన్ ల్యాండ్లను గుర్తించి కాపాడాలని పాలకమండలి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, డిఈ ఉపేందర్, ఏఈ సురేష్, టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, వార్డు కౌన్సిలర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డా॥ వల్లంపట్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

ప్రముఖ కవి, రచయిత, ప్రజా కళాకారులు, వనప్రేమికులు, సంఘ సేవకులు, జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డా॥ వల్లంపట్ల



నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆవరణలో రాష్ట్ర జెఏసి నాయకులు డా॥ డోలి సత్యనారాయణ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ నెల 20న హన్మకొండ జిల్లాలో పబ్లిక్ గార్డెన్ నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో జరిగే రాష్ట్ర స్థాయి కళా పురస్కారాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా॥ పొన్నాల ఉపేందర్, నలంద కళాశాల అధ్యాపకులు శంకర్, తిలక్, రవిశంకర్, కృష్ణారావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఎర్రజెండా ఉంటుంది

**- సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

సమాజంలో పేద ప్రజలకు అండగా అనునిత్యం ఎర్రజెండా ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్ఎన్ నగర్‌లో నున్నా నారాయణ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధనవంతుల కుటుంబంలో పుట్టి కమ్యూనిస్టు పార్టీలో చేరి అనునిత్యం పేద ప్రజల పక్షాన పోరాడిన వ్యక్తి మన మధ్య నుండి దూరం కావడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, గాడిపల్లి ప్రమీల, అల్లి శ్రీనివాస్ రెడ్డి, సమ్మెట రాజమౌళి, రజాక్, ఉపేంద్ర, కళావతి, అనిత, రెహానా, అనూష, వెంకటేష్, మధు, చారి, రహీమ్, తదితరులు పాల్గొన్నారు.



## రైతుకు దిగుబడి వచ్చే మొక్కజొన్నను సాగుచేయాలి

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

రైతులు వివిధ రకాల కంపెనీలకు సంబంధించిన విత్తనాలు సాగు చేయడం వలన దిగుబడి రాక ఇబ్బందులకు గురవుతున్నారని ఇలాంటి



సమయంలో అధిక దిగుబడి ఇచ్చే యుపిఎల్ అడ్వాంటా సీడ్స్ వారి ప్యాక్ 751 ఎలైట్ మరియు ప్యాక్ 741 హైబ్రిడ్ మొక్కజొన్నను రైతులు వేసుకోవాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు. మంగళవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో మొక్కజొన్న సాగు విధానంపై రైతులకు ప్రదర్శన నిర్వహించి గ్రామానికి చెందిన గుగులోతు రాంసింగ్ రైతు సాగు చేసిన మొక్కజొన్న విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఫణికుమార్, సురేష్, వినయ్, మునేందర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక జాగ్రత్తలు పాటించి వాహనాలు నడపాలి

*గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదాల భారిన పడకుండా యువత ప్రత్యేక జాగ్రత్తలు పాటిస్తు వాహనాలు నడపాలని ఎస్సై బాణోత్ వెంకన్న విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్‌శాఖ ఆద్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ విద్యార్థుల పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అద్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడుతు హెల్మెంట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, సెల్‌ఫోన్ మాట్లాడుతు వాహనాలు నడపరాదని, విద్యార్థుల భవిష్యత్‌పై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు, ఆశయాలు పెట్టుకొని ఉంటారని, మనపై ఆధారపడి ఉన్నవారిని దృష్టిలో పెట్టుకొని సక్రమంగా వాహనాలు నడిపి ప్రమాదాల భారిన పడకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై రవీంద్ర, పోలీస్‌సిబ్బంది బిక్షమయ్య, శ్రీనివాస్, అద్యాపకులు ఆనంద్‌కుమార్, రఘుబాబు, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, వేముల రవీందర్, గొడుగుసోమన్న, నాగేశ్వరావు, రాంబాబు, డాక్టర్ యు.శ్రీనివాస్, ప్రసాద్‌రావు, సుజాత, స్రవంతి, నాగేశ్వరావు, నాన్‌టీచింగ్ విమల, రాజశేఖర్, విద్యార్థులు, తదితరులున్నారు.



**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## లంబాడ హక్కుల పోరాట సమితి యువజన కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

లంబాడ హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ అనేక హక్కులను



సాధించుకున్న లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా యువజన సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో 10వ వార్డు పాతతండాకు చెందిన ధరావత్ రమేష్‌ను జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించినట్లు సంఘ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ తెలిపారు. నియామక పత్రం ఇచ్చిన వారిలో వార్డు కౌన్సిలర్ భూకా ్య శ్రీను, బోడ శ్రీనివాస్ నాయక్, తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

*తొర్రూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలో వైఫల్యం చెందిందని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు



చెదల ప్రశాంత్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని పిడిఎస్‌యు కార్యాలయంలో 7వ మహాసభ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది మంది పేద విద్యార్థుల రీయంబర్స్‌మెంటు రాకపోవటం వలన చదువు మానుకొని ఇంటివద్దకు చేరేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల ప్రదీప్, శేఖర్, వెంకన్న, సంతోష్, సాయినాధ్, నరేందర్, శ్రీకాంత్, వినయ్, రాజేందర్, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కాన్సర్ నివారణకు సహకరించాలి

*తొర్రూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

కాన్సర్ నివారణకు అందరూ సహకరించాలని ఎంపీపి తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందచేస్తున్న కాన్సర్, బిపి, షుగర్ లాంటి వ్యాధులకు మందులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి మంగళంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉప వైద్యాధికారి గుండాల మురళీధర్, వైద్యులు విరాజ్, వేద కిరణ్, శ్రవణ్ కుమార్, సిహెచ్‌వో బాలాజి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల వద్దకే ఆర్టీసీ బస్సు

*చిన్నగూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా గత 90 సంవత్సరాల నుండి ఆర్టీసీ విశిష్ట సేవలు అందిస్తుందని ఆర్టీసీ డిపో మేనేజర్ అన్నారు. మంగళవారం మండలంలో జయ్యారం గ్రామం నందు ప్రజల వద్దకు ఆర్టీసీ సేవలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ 10 తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు 7వ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత బస్సుపాస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. దివ్యాంగులకు దివ్యాంగ రాయితీతో కూడిన బస్‌పాస్‌లు అందిస్తున్న ఆర్టీసీకి పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. అనంతరం టీఆర్ఎస్ నాయకులు చెవుల రాధా ముత్తయ్య మాట్లాడుతూ జయ్యారం నుండి మండల కేంద్రమైన చిన్నగూడూరు వెళ్లుటకు రవాణా సౌకర్యము కల్పించాలని కోరారు. అందుకు స్పందించిన మేనేజర్ నేటి నుండి మహబూబాబాద్ నుండి జయ్యారం, చిన్నగూడూరు వరకు బస్సు సౌకర్యం రోజుకు ఐదు ట్రిప్పులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ సభ్యులు ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ వల్లూరి సత్తిరెడ్డి, సీతారామయ్య, ప్రభాకర్ రెడ్డి, అమృతా రెడ్డి, తండ శ్రీను, చెవుల బాబు, బండి వెంకన్న, వల్లూరి శ్రీనివాస్ రెడ్డి, బండి ఈశ్వరయ్య, ట్రాఫిక్ ఇంచార్జి ఎండి అజీముద్దీన్, కంట్రోలర్ ఏవి చారి, ఆర్టీసీ సిబ్బంది, , పాల్గొన్నారు.



## హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

*నర్సింహులపేట,అక్టోబర్ 18,ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర నాయకులు కడారి ఐలయ్య ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.మంగళవారం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర దేవస్థాన ం ఆవరణలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కేసిఆర్ గత ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి రాగానే తుంగలో తొక్కారన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీకాంత్ నాయక్,సోమన్న,హనుమాన్,శంకర్,రవి,అలీ తదితరులు పాల్గొన్నారు.



## సీరోలు నూతన మండల కేంద్రంగా ఏర్పాటు

*చిన్నగూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నూతన మండలాలుగా ఏర్పాటుచేసిన దానిలో భాగంగా గతంలో కురవి మండలంలో ఉన్న సీరోలు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటుచేయుటకు కృషి చేసిన డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళ వారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ స్వగృహం నందు సీరోలు నూతన మండలంగా ఏర్పాటుచేయుటకు కృషి చేసినందులకు గాను సీరోలు మండల నాయకులు, డీలర్లు, మహిళలు ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని స్పందన అనాధాశ్రమంలో చెన్నూరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్, టిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు అంబాల రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా దళిత రత్న అవార్డు గ్రహీత, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) హాజరై కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ... చెన్నూరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్, టిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ విద్యార్థి దశ నుండే తెలంగాణ ఉద్యమాన్ని విద్యార్థులందరిని ఏకం చేసి ప్రత్యేక తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో చల్లగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పందన ఆనాధాశ్రమం నిర్వాహకులు గోపరాజు వీరస్వామి, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బండారి ప్రశాంత్, ప్రముఖ గాయకుడు మిట్టపల్లి బాలు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు డీఎస్పీ రవికుమార్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి, సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు తంగళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఎపి23జి4182 నెంబరు గల ఓమిని వాహనంలో తరలిస్తున్న 10 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడు చింతల ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని తదుపరి చర్యల నిమిత్తం నిందితుడు, ఓమిని వ్యాన్‌తో పిడిఎస్ రైస్‌ను పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, షబ్బీర్, శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీనివాస్, అక్షర్ మహిపాల్, ప్రశాంత్ పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## సర్పంచ్ బీరవెళ్లి యాదగిరిరెడ్డిని పరామర్శా

*నెల్లికుదురు,అక్టోబర్ 18,ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన స్థానిక సర్పంచ్ బీరవెళ్లి యాదగిరి ఇటీవల



అనారోగ్యంతో హైద్రబాద్ యశోద అస్ప త్రిలో శస్త్రచికిత్స చేయించుకోగా,మంగళవారం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మాల మహానాడు పోలీట్‌భ్యూరో ఛైర్మెన్ అశోద బాస్కర్,బిసి సంక్షేమసంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్దిశ గొల్లపెల్లి విజయ్‌బాబు హైద్రాబాద్‌లోని ఆయన స్వగృహంలో పరామర్శించారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బండ ప్రకాష్ జన్మదిన వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ జన్మదినం సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ఈరవేణి రమేష్ ఆధ్వర్యంలో



జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శి చాత్రబోయిన లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు పిట్ల నర్సయ్య, కార్యదర్శి రంగు దేవయ్య, ఆర్‌బిఎస్ మండల అధ్యక్షుడు ద్యానబోయిన రాజేందర్, మత్స్యశాఖ మండల అధ్యక్షుడు నాగరపు దేవేందర్, బండి శ్రీమతి, మండల యూత్ సంఘం అధ్యక్షుడు ఈరబోయిన సంజీవ్, నాయకులు మెతుకు రాజు, అరిగె రమేష్, చాత్రబోయిన రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఆయిల్ ఫాం సాగుపై అవగాహన

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండలం ఎరడపల్లి రైతు వేదికలో రైతులకు ఆయిల్ ఫాం సాగుపై అగ్రికల్చర్ ఏవో ఆర్. శ్రీనివాస్, అర్టీకల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ సూర్య, అధికారులు రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆయిల్ ఫాం సాగులో అంతర పంట వేసుకుంటే అధిక రాబడితో పాటు నీటి ఎద్దడి తట్టుకుంటుందని సాగుకు గల నేలలు భూమిలో ఆయిల్ ఫాం సాగు చేసుకుంటే సబ్సిడీ వస్తుందని, బిసిలకు 90 శాతం, ఎస్‌సిలకు 100 శాతం సబ్సిడీ లభిస్తుందని, ఒక హెక్టార్‌కు 1.2 లక్షలతో తొమ్మిది కాల పరిధిలో ఆయిల్ ఫాం పంట చేతికచ్చిన కాలం నుండి రుణం చెల్లించుకునే అవకాశం ఉందన్నారు. నీటి ఎద్దడి గల ఉన్న భూములలో ఆయిల్ ఫాం సాగకు అనుకూలం అన్నారు. ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగును చేపట్టాలని సూచించారు.

# తీరుమారని వ్యాపారులు

## పాలకవర్గ తీర్మానాలు బేఖాతర్

## మార్కెట్ చైర్మన్ సీరియస్

కేసముద్రం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మారె ్కట్‌లో తమ ఉత్పత్తులను విక్రయించేందుకు వచ్చే రైతులకు చెల్లింపుల విశయంలో వ్యాపారులు తమ తీరు మార్చుకోవడం లేదు. వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేందుకు వచ్చిన రైతుల నుండి సరుకులు ఖరీదు చేసే వ్యాపారులు ఖరీదు మొత్తం చెల్లింపు విశయంలో వాయిదాలు పెట్టకుండా అదేరోజు రైతుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయాలని మార్కెట్ కమిటి తీర్మానించినప్పటికీ వా ్యపారులు అదేమీ పట్టించుకోని పరిస్థితిలో తమ పాత పద్దతినే కొనసాగిస్తున్న వైనం రైతులను ఆగ్రహానికి గురి చేస్తున్నది. మార్కెట్ కమిటీ తీర్మానించి 24 గంటలు గడవకముందే వ్యాపారులు తమ పాత పద్దతినే కొనసాగిస్తున్న తీరును మార్కెట్ కమిటీ సీరియస్‌గా తీసుకుంది. కేసముద్రం వ్యవసాయ మారె ్కట్‌లో తమ ఉత్పత్తులను విక్రయించిన రైతులకు వ్యాపారులు ఖరీదు మొత్తాన్ని అదే రోజు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం లేదా చెక్కులు జారీ చేయడం చేయాలని సోమవారం నిర్వహించిన మార్కెట్ కమిటీ సమావేశంలో వ్యాపారుల అంగీకారం మేరకు తీర్మానం చేసారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వ్యాపారులు ఈ సమావేశంలో పాల్గొని తీర్మానాలను అంగీకరించినప్పటికీ మరుసటి రోజు నుండి అదే పాత పద ్ధతి కొనసాగిస్తున్నట్లు వెల్లడి కావడంతో వ్యాపారుల తీరు బయట పడింది. నిబంధనలను అతిక్రమిస్తే మార్కెట్ బైలా ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు సదరు వ్యాపారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని చేసిన తీర్మానాన్ని కూడా వ్యాపారులు బేఖాతర్ చేయడం ఆశ్చర్యానికి గురి చేసింది. మార్కెట్‌లో మంగళవారం ఖరీదులు చేసిన ఓ వ్యాపారి కమిటీ తీర్మానానికి విరుద్ధంగా వ్యవహరించిన తీరు బయటపడింది. ఓ రైతు విక్రయించిన ఉత్పత్తులకు సదరు వ్యాపారి తాను చెల్లించాల్సి న రూ. 1లక్ష వెంటనే చెల్లించకుండా వారం రోజులు వాయిదా మీద చెక్కు జారీ చేసాడు. దీంతో ఆ రైతు నేరుగా మార్కెట్ చైర్మన్‌కు ఫిర్యాదు చేయడంతో విశయం బయట పడింది. దీనిపై సీరియస్‌గా స్పందించిన మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ సదరు వ్యాపారి మార్కెట్లో సరుకులు ఖరీదు చేయకుండా అతని పేరును బ్లాక్ లిస్టులో పెట్టాలని, బైలా ప్రకారం చర్యలు తీసుకోవాలని మారె ్కట్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ నారాయణరావు మాట్లాడుతూ మరోమారు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు.

# పారిశుద్యంపై ప్రజలకు అవగాహన కలిగించాలి

గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలకు వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు నిరంతరం అవగాహన కలిగించాలని గూడూరు గ్రామపంచాయతి సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ కోరారు. గ్రామపంచాయతి కార్యాలయంలో మంగళవారం గూడూరు-1 సబ్‌సెంటర్ పరిధిలోని ఎఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్స రం వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులను ఎదుర్కొనడానికి పారిశుధ్య చర్యలు ప్రధానమన్నారు. దోమల నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి, ప్రతి శు క్రవారం డ్రైడే గురించి తెలియజేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణీలకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించాలని, గూడూరు-1 సబ్‌సెంటర్ పరిధిలో ప్రసవాల కొరకు ఎక్కువగా ప్రైవేటు ఆసుపత్రులకే వెళుతున్నట్లు తెలుస్తున్నదని, దీనిపై ధృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచేలా ప్రయత్నించాలని కోరారు. వయో వృద్దుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎఎన్‌ఎంలు ప్రమీల, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, రామక్క, ఆశ వర్కర్లు రాధిక, అరుణ, శారద, గీత పాల్గొన్నారు.






# టిపియుఎస్ నూతన కార్యవర్గ ఎన్నిక

కేసముద్రం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) కేసముద్రం మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం జరిగింది. సంఘం





జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా వాణిదేవి, జంజరాల నాగరాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గ ఎన్నికలో మండలశాఖ అధ్యక్షుడిగా తీగల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మండల రాజు, కోశాధికారిగా కత్తి శ్రీశైలంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా అద్యక్షురాలు వాణిదేవి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ఉన్నతపాఠశాలల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాగి సోమనర్స య్య పాల్గొన్నారు

# సర్వాంగ సుందరంగా పాలకుర్తి నియోజకవర్గం

## రూ.150కోట్లతో పాలకుర్తి నుంచి అన్నిప్రాంతాలకు డబుల్‌రోడ్లు

పాలకుర్తి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

పాలకుర్తి నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నానని రూ. 38. 50కోట్లతో వల్మిడి, పాలకుర్తి, బమ్మెర ఆధ్యాత్మిక కారిడార్ నిర్మాణపు పనులను వేగంగా పూర్తి కావస్తున్నాయి. రూ. 150కోట ్లతో పాలకుర్తి నుంచి అన్ని ప్రాంతాలకు డబుల్‌రోడ్లు వేసు ్తన్నానట్లు, వల్మిడి, పాల కుర్తి, బమ్మెర దేవాలయాల్లో అన్నిహంగులతో కాటేజీలు, కళ్యాణ మండ పాలు, మెట్లదారులు నిర్మించబోతున్నాం అన్నారు. త్వరలోనే పాలకుర్తిలో రిజర్వాయర్ సమీపంలో టూరిజం అతిథిగృహం నిర్మించబోతున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వల్మిడి, పాలకుర్తి, బమ్మెర దేవాలయాల అభివృద్ధిపై పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో మంగళవారం అధికారులతో మంత్రి ఎర్రబెల్లి సమీక్ష చేశారు. పాలకుర్తి దేవాలయాన్ని సందర్శించి పూజలుచేసి సోమనాథ విగ్రహ ఏర్పాటు, అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ స్వయంగా సందర్శించి ఈ ప్రాంతంపై మమకారంతో అభివృద్ధికి నడుం బిగించారు. పాలకుర్తి దేవాలయానికి రూ. 16. 50కోట్లు, వల్మిడికి రూ. 6కోట్లు, బమ్మెరకు 16కోట్లు కేటాయించి, అభివృద్ధి పరుస్తున్నట్లుగా మంత్రి చెప్పారు. వల్మిడి, పాలకుర్తి, బమ్మెర దేవాలయాల్లో అన్ని హంగులతో కాటేజీలు, కళ్యాణ మండపాలు, మెట్ల దారులు, గాలిగోపురాలు, మంచినీటి వసతి, స్నానఘట్టాలు, క్యూలైన్ల ఏర్పాటు వంటి సకల సదుపాయాలను కలి ్పస్తున్నట్లు మంత్రి వివరించారు. అలాగే రూ. 150కోట్లతో పాలకుర్తి నుంచి స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, నాంచారి మడూరు, రాయపర్తి, కొడకండ్ల, మొండ్రాయి, జాఫర్‌గడ్ తదితర అన్ని ప్రాంతాలకు డబుల్‌రోడ్లు నిర్మిస్తున్నామని మంత్రి వివరించారు. త్వరలోనే పాలకుర్తి చెరువును రిజర్వాయర్‌గా మార్చి దాని ఒడ్డున్నే టూరిజం అతిథి గృహాన్ని నిర్మిస్తున్నామని మంత్రి చెప్పారు. త్వరలోనే సోమనాథ విగ్రహం ప్రతిష్టాపన కూడా చేడుతామని మంత్రి అన్నారు. సెంట్రల్ లైటింగ్ సిస్టమ్, డివైడర్లు, పచ్చదనం వెల్లివిరిసేలా మొక్కలు పెట్టి పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక, ప్రముఖ చారిత్రక ప్రాంతంగా అభివృద్ధి పరుస్తున్నట్లుగా మంత్రి వివరించారు. పాలకుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ పరంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై కూడా మంత్రి సమీక్షించారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు రాష్ట్రంలోనే అత్యధికంగా పాలకుర్తిలో నిర్మించామని, త్వరలోనే వాటిని ప్రార్థించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. దళితబంధు అమలు జరగాలని, లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, ప్రభుత్వం ఇవ్వనున్న సొంత స్థలాల్లో ఇండ్లు కార్యక్రమానికి తగిన లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను చేపట్టాలని మంత్రి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మిగతా అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. సమీక్షలో జనగామ జిల్లా జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, కలెక్టర్ శివలింగయ్య, ఆర్డీవో కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# కాంట్రాక్టర్ పనులను అడ్డుకున్న కడవెండి గ్రామస్తులు

దేవరుప్పుల, అక్టోబరు 18, ప్రభాతవార్త:

కడవెండి గ్రామశివారులో గల శ్రీ వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామి



దేవాలయం గుడి పరిధిలో ఉన్న పన్నెండు ఎకరాల భూమిని గ్రానైట్ తవ్వకాల కోసం కాంట్రాక్టర్ పనులు చేస్తుండగా అడ్డుకున్న కడవెండి గ్రామస్తులు పొట్టిగుట్ట తండ, దుబ్బతండా గ్రామస్తులు ఎంపీటీసీ కవిత రత్నాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ నాగేష్, తెరాస పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్, సొసైటీ చైర్మన్ పంతం సోమయ్య, రఫిల్‌రెడ్డి, పెద్ది రవీందర్, గంగరబోయిన మల్లయ్య, నర్సి ంగరావు, దరగాని రాములు, గుమ్మడవెల్లి సోమన్న, పెద్దిసత్యనారాయణ, పాముకుంట్ల వెంకన్న పాల్గొన్నారు.

# మునుగోడు ఉప ఎన్నికల బరిలో కాంగ్రెస్ విజయం ఖాయం

జమ్మికుంట, ప్రభాత వార్త:

మునుగోడు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని జమ్మికుంట నగర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మునుగోడు అభివృద్ధి కోసం ఆడబిడ్డ పాల్వాయి స్రవంతిని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందని ఎన్నికలలో కాంగ్రెస్ విజయం తథ్యమని పేర్కొన్నారు. మునుగోడులో టిఆర్ఎస్, బిజెపి పార్టీలను ప్రజలు ఎవరు కూడా నమ్మే పరిస్థితిలో లేరని ఆమె అన్నారు. రాష్టంలో అన్ని వర్గాల ప్రజల మద్ధతు కాంగ్రెస్ పార్టీ వైపే ఉందని తెలిపారు.

# ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దుతున్నాం



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా అన్నిరంగాలలో అభివృద్ధికి సంబంధించిన శాఖలచే కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్రపంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా సంచాలకులు హన్మంతరావు గ్రామ పంచాయతీల అభివృద్ధి నిర్వహణ పనితీరుపై టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఉన్నతాధికారులకు నివేదిస్తూ జిల్లాలోని గ్రామపంచాయతీలను ఉత్తమ గ్రామపంచాయతీలుగా సంబంధిత శాఖల వారగా అన్నిరంగాలలో అభివృద్ధిపరుస్తున్నామన్నారు. ముందుగా 54గ్రామపంచాయతీలు తీసుకుని సమర్థవంతంగా కార్యకలాపాలు నిర్వహించేందుకు ఆరు బృందాలను ఏర్పాటుచేసి నాలుగుసార్లు సమావేశాలు నిర్వహించి అవగాహనపర్చడం జరిగిందన్నారు. అంచెలంచెలుగా జిల్లాలోని 281గ్రామపంచాయతీలలో 113అంశాలపై జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లెప్రకృతి వనాలు, బృహత్‌పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్స్ నిర్వహణ, పారిశుధ్యం మెరుగుపరుస్తూ గ్రామాలలో అభివృద్ధిని పరుగు పెట్టిస్తున్నామన్నారు. వాస్తవ నివేదికలు కొరకు జవాబుదారీతనం తో పారదర్శకంగా పనులు చేపడుతూ ప్రజలకు అవగాహన పరుస్తున్నామన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీసీఈవో వసంత, డీఆర్‌డీవో రాంరెడ్డి, డీపీవో రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తులు చేసిన
# ఆర్అండ్‌బీ అధికారులు

**పెద్దవంగర,అక్టోబర్ 18,ప్రభాతవార్త**
మండల పరిదిలోని పెద్దవంగర – తిరుమలగిరి ప్రధాన రహదారి గుంతలమయంగా ఉన్నా రోడ్డును చక్కదిద్దే పనుల్లో అర్అండ్‌బీ శాఖ అధికారులు దిగారు. ఈ నెల 14వ తేదిన ‘ అధికారులు ఈ రోడ్డు సంగతేంటి..?’ అనే శీర్షిక శుక్రవారం వార్త పత్రికలో ప్రచురించడంతో అర్అండ్‌బీ శాఖ అదికారులు స్పందించారు. మంగళవారం పెద్దవంగర – తిరుమలగిరి ప్రధాన రహదారిలో చిన్నవంగర పరిదిలో గుంతలుగా ఉన్నా రోడ్డును మరమ్మత్తులు చేసి కంకరతో పూడ్చి మార్గన్ని సుగమం చేశారు. భారి వాహనాలు రాకపోకలు సాగించిన మరాలా దెబ్బతినకుండా గుంతలు పూడ్చి యాంత్రాలతో పట్టిష్టం చేశారు.







# నీళ్ల కోసం రోడ్డెక్కిన తండావాసులు

## మున్సిపల్ చైర్ పర్సన్ పట్టించుకోవడం లేదని ఆగ్రహం

## ఖమ్మం–వరంగల్ జాతీయ రహదారిపై తండావాసుల ధర్నా

**వర్ధన్నపేట,అక్టోబర్18,ప్రభాతవార్త**
గత పది రోజుల నుండి విద్యుత్ సరఫరాతో పాటు తాగడానికి,గృహ అవసరాలకు నీళ్ల రావడం లేదంటూ తండావాసులు రోడ్డెక్కరు.వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డిసి తండా వాసులు మంగళవారం నీళ్ల కోసం ఖాళీ బిందెలతో ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు.దీంతో జాతీయ రహదారిపై కిలో మీటర్ల మేర ట్రాఫిక్ స్తంబించి పోయింది.వెంటనే ఎస్సై రామారావు,పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని వారికి నచ్చజెప్పి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.గత పది రోజులుగా తమ తండాకు విద్యుత్ సరఫరాతో పాటు కనీసం గృహ అవసరాలకు కూడా నీళ్ల రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి విషయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపల్ చైర్ పర్సన్ కూడా అదే తండాకు చెందిన వారు కావడంతో తండావాసులు ఆగ్రహనికి గురైయ్యారు.పది రోజుల్లో రెండోసారి జాతీయ రహదారి దిగ్బంధం చేసినప్పటికీ అధికారుల్లో ఎలాంటి మార్పు రావడం లేదని వాపోయారు.ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు ఓట్ల కోసం మాయ మాటలు చెప్పి వెళ్తారు కాని ఇప్పుడు మా ఇబ్బందులు పట్టించుకోరా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా విద్యుత్ సరఫరాతో పాటు నీళ్ల రానిపక్షన పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.





# జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో 30మంది ఎంపిక

**జనగామ, అక్టోబరు 18, ప్రభాతవార్త:**
జనగామ జిల్లాకేంద్రంలోని దర్మకంచ మినీస్టేడియంలో మంగళవారం జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో 30మంది ఎంపికయ్యారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ గౌడ్ తెలిపారు. ఇందులో ఎంపికైన వారు ఈనెల 22,23తేదీల్లో వరంగల్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి 8వ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పీటీలు గంగిశెట్టి మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.



# జఫర్‌గడ్‌లో ఎలుగుబంట్ల సంచారం

## భయాందోళనలో ప్రజలు



**జఫర్‌గడ్, అక్టోబరు 18, ప్రభాతవార్త:**
జఫర్‌గడ్‌లో ఎలుగుబంట్లు సంచరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మంగళవారం రాత్రి మండలకేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి గుట్ట సన్నిధిలోగల రామాలయం వద్దకు ఎలుగుబంటి రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కువగా జఫర్‌గడ్ వడ్డేగూడెం ప్రాంతాల్లో రైతులు రాత్రివేళల్లో పనులకు వెళ్లుతు వస్తుంటారని తెలిపారు. గతంలో సైతం ఎలుగుబంటి దాడులు చేయడంతో రైతులు గాయాలకు గురయ్యారని, ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి వెంటనే ఎలుగుబంటిని బంధించి రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా రాష్ట్ర స్థాయి
# గిరిజన క్రీడోత్సవాలు ప్రారంభం

**ఏటూరు నాగారం,అక్టోబరన 17,ప్రభాతవార్త:**
స్థానిక కొమరం భీం స్టేడియంలో మూడవ రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలలో భద్రాచలం, ఉట్నూరు, ఏటూర్‌నాగారం ఐటీడీఏలకు చెందిన గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి క్రిష్టియానా జెడ్ చోంగ్దు హాజరు కాగా, ఆమెకు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో, స్పోర్ట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు గౌరవ వందనం చేస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె క్రీడా ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి శాంతి కపోతాలు ఎగురవేశారు. అనంతరం ఆమె క్రీడా జ్యోతి వెలిగించి క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడా కారులు కృషి, పట్టుదతో గెలుపు, ఓటమిలను అధిగమించి ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. క్రీడా కారులు క్రమ శిక్షణతో విజయం సాధించి త్వరలో భద్రాచలంలో జరిగే సొసైటీ మీట్‌కు ఎంపిక కావాలని సూచించారు. క్రీడల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేసిన అధికారులను ఆమె ప్రసంశించారు. అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలన్నారు. క్రీడా కారులను ప్రోత్సహించేందుకు డ్రెస్‌లు, షూలు అందించడం జరిగిదని ఆమె తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీలలో ఏటూర్‌నాగారం, ఉట్నూరు, భద్రాచలం ఐటీడీఏలకు చెందిన గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు సుమారు 1571 మంది పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్స వాలు గతంలో మొదటి సారి భద్రాచలం ఐటీడీఏ ద్వారా , రెండవ సారి ఉట్నూరు ఐటీడీఏ ద్వారా, మూడవ సారి ఏటూర్‌నాగారం ఐటీడీఏ ద్వారా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం జరిగిన క్రీడలలో అథ్లెటిక్స్ బాలుర విభాగంలో 600 మీటర్స్‌లో ఉట్నూరుకు చెందిన జె.ప్రవీణ్ , కె.పర్శురామ్, ఏటూర్‌నాగారానికి చెందిన ఎం.చరణ్‌లు మూడు స్థానాలు కైవశం చేసుకున్నారు. పరుగుపందెం బాలికల విభాగంలో జేష్ణవి భద్రాచలం, శ్రీలత అసిఫాబాద్, అనిత ఉట్నూరులకు చెందిన వారు అండర్ 14లో మూడు స్థానాలు కైవశం చేసుకున్నారు. వాలీబాల్ బాలికలు అండర్ 14 విభాగంలో ఉట్నూరు 2 పై ఉట్నూరు 1 గెలుపొందింది. వాలిబాల్ అండర్ 17 బాలికల విభాగంలో ఉట్నూరు 2 పై ఉట్నూరు 1 గెలుపొందింది. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు, ఉట్నూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వరుణ్ రెడ్డి, ఏఎ స్పీ అశోక్ కుమార్, డీడీ పోచం, మంకిడి ఎర్రయ్య, ఏపీఓ వంసతరావు, జెహిరుద్దీన్, ప్రేమకళ, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, వివిధ ఆశ్రమ పాఠశాలల పీఈటీలు, ఐటీడీఏ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

